నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

బుధవారం | మే 08, 2024 | www.navatelangana.com

గుడిమల్లాపూర్‌ను ఎన్నికల పరిశీలకుడు సందర్శన



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని గుడిమల్లాపూర్ గ్రామాన్ని మంగళవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు శవాంగు గ్యాచో బూటియా ఐఏఎస్ సందర్శించారు.గ్రామంలో ప్రజలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఎన్నికలపై ఓటు హక్కు వినియోగంపై వారితో మాట్లాడారు..ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఖలీదు ,పంచాయతీ కార్యదర్శి పలువురు పాల్గొన్నారు

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి : బాల్‌రెడ్డి

నవ తెలంగాణ- మిడ్జిల్



బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాల్ రెడ్డి మండల అధ్యక్షులు పాండు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మాజీ మంత్రి వర్యులు డాక్టర్,సి.లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఇదులభావి తండ, గ్రామ పంచాయతీ పరిధిలోని సుబ్యాతాండ,కోటోనిగడ్డ తాండలో మిడ్జిల్ మండల బి ఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలతో,తాండలో ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేసి, మహబూబ్ నగర్ పార్లమెంట్ మన్నే శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ముఖ్య నాయకులు, తాండ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోతల ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి

- ఉమ్మడి గండీడ్ మండల జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- మహమ్మదాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగు నెలలు దాటిన సంక్షేమానికి కోతలు విధిస్తుందని ఇలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని ఉమ్మడి గండిడ్ మండల జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సంగాయపల్లి తాండ, బాపన్‌అనుకుంట తండా లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్లు భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అబద్దాలకు మోసాలకు తెరలేపిన రేవంత్ రెడ్డి సర్కార్ను ఇంటికి పంపించాలని తెలిపారు. గ్యారెంటీల పేరుతో మోసం చేస్తున్న సర్కారును ఎంపీ ఎన్నిక లో చిత్తుగా ఓడించాలన్నారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి, రాజ్ కుమార్ రెడ్డి,తిరుమల్ రెడ్డి,రాజు సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం '

నవ తెలంగాణ మహబూబ్ నగర్

దేశంలో అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు బదివుల్ల మీర్జా బేగ్ , ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ముస్తాక్ , నాయకులు భూపతి, వెంకట్ సుమన్ తెలిపారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థులు నాగర్ కర్నూల్ నుంచి డాక్టర్ మల్లు రవిని, మహబూబ్‌నగర్ నుంచి చల్లా వంశీచందర్ రెడ్డిని గెలిపించాలని ఎస్సీ , ఎస్టీ , బీసీ మైనార్టీలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం బ్రతకాలి అంటే, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలంటే, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ- బాలానగర్

పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు జడ్పీటీసీలు. ఎంపీటీసీలు. మండల పార్టీ అధ్యక్షులు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. మంగళవారం బాలానగర్ మండల పరిధిలోని గౌతాపూర్. బోడ జానంపేట. నామినేతాండా. పెద్దరే వల్లి. గ్రామాలలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చే గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోకి వస్తే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అయ్యి మన సమస్యలన్నీ తీరుస్తారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్. జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి. మాజీ మండలాధ్యక్షుడు ఆది రమణారెడ్డి. కేఎస్ఆర్ వెంకటరెడ్డి . వెంకటేశ్వర రెడ్డి. హరి సింగ్ నాయక్. మండల ఓబీసీ సెల్ చైర్మన్ యాదయ్య. రఫీ తో పటు పలువురు పాల్గొన్నారు.

మరణాంతరం నేత్ర దానం చేసి... శశికళ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మరణం నేత్రదానం చేసి ఇద్దరికి చూపును ప్రసాదించిన ఆగీరు శశికళ చూపు కల్పించిందని రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజు తెలిపారు. మంగళవారంమహబూబ్ నగర్ లో తెలంగాణ చౌరస్తా లోని గురు రాఘవేంద్ర సూపర్ మార్కెట్ అధినేత ఆగీరు గోవర్ధన్ సతీమణి ఆగీరు శశికళలి(75) తన మరణాతరం నేత్ర దానం చేసి సమాజానికి స్పూర్తిగా నిలిచారు . ఆమెకు ముగ్గురు కుమారులు శేఖర్, నరేందర్, రఘు లతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. మహబూబ్ నగర్ తన నివాస గృహంలో కన్ను మూసిన శశికళ కోరిక మేరకు ఆమె కుమారులు కొండ రాఘవ లయన్ గిరిప్రసాద్ రెడ్డి లను సమాచారం ఇచ్చిన సమాచారం మేరకు కుటుంబ సభ్యులను సంప్రదించినట్లు వారు వెల్లడించారు. ఈ మేరకు నట రాజు ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి కి చెందిన టెక్నీషియన్ శివ కు సమాచారం అందించారు. సత్వరమే స్పందించిన శివ శశికళ ఇంటి కి చేరుకొని ఆమె నుంచి కార్నియా ను సేకరించారు. అనంతరం ఆ గీరు శశికళ కుటుంబ సభ్యులకు కార్నియా సేకరించినట్లు టెక్నీషియన్ శివ ధృవ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లయన్ నటరాజు మాట్లాడుతూ నేత్ర దానం చేసిన శశికళ కుటుంబ సభ్యులను అభినందించారు. ఇప్పటి వరకు మహబూబ్ నగర్ పట్టణం లో 163 మంది నుంచి కార్నియా ను సేకరించినట్లుతెలిపారు. మరణానంతరం నేత్ర దానం చేస్తే ఇద్దరికి చూపును ఇచ్చిన వారమవుతామని అన్నారు. నేత్ర దానం చేసేందుకు 9666900900కు సంప్రదించాలని కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం.

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన మంగలి సత్యమ్మ(65) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు,స్గువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, శశిధర్, రామస్వామి, లింగమయ్య రాధాకృష్ణ, ఆంజనేయులు, శ్రీనివాసులు, శివలింగం, రామస్వామి, యాదయ్య పాల్గొన్నారు.

ఎన్నికలపై ఉన్న శ్రద్ధ ఈఎస్ఐ ఆస్పత్రుల నిర్వహణపై లేదు

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ పట్టణ కేంద్రం ఎదిర రోడ్ లోని ఈఎస్ఐ డిస్పెన్సర్ కి దాదాపు రెండు సంవత్సరాలుగా అద్దె బకాయిలు చెల్లించకపోవడం చేత ఇంటి ఓనరు రెండు రోజులుగా డిస్పెన్సర్ కి తాళం వేసిన ఈఎస్ఐ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మండిపడ్డారు.అద్దెకు నోచుకోక నిన్నటి నుంచి తాళంతో వైద్య సేవలు నిలిచిపోయిన మహబూబ్ నగర్ ఈఎస్ఐ డిస్పెన్సరీ ని ఏఐటీయూసీ నేతలు సందర్శించి అద్దె బకాయిలు వెంటనే విడుదల చేయాలని, నిలిచిపోయిన వైద్య సేవలను వెంటనే తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఈఎస్ఐ రోగులు ఈఎస్ఐ స్టాఫ్ తో కలిసి డిస్పెన్సరీ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకే తలమానికమైన ఈఎస్ఐ డిస్పెన్సరీకి భీమా చేయించుకున్న కార్మికులు చిరు ఉద్యోగులు వందల సంఖ్యలో వైద్యం పొందుతున్నారని అన్నారు. ఈఎస్ఐ డిస్పెన్సరీ ని ఆధునిక పరికరాలతో విస్తరించాల్సింది పోయి కనీసం అద్దెలు కూడా చెల్లించలేని దుస్థితిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. మహబూబ్ నగర్ లేబర్ కార్మికులకు నిలయమని వేలాదిమంది ఈఎస్ఐ ద్వారా భీమా పొందారని అన్నారు. ఈఎస్ఐ డిస్పెన్సరీల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని కనీసం సొంత భవనాలు కూడా నిర్మించలేని దుస్థితి నెలకొన్నదని వాపోయారు. రెండు సంవత్సరాలుగా అద్దె బకాయిలు చెల్లించకపోతే ఇంటి యజమాన్యులు ఎలా ఓర్చుకుంటారని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యము కారణంగా కార్మిక కుటుంబాల రోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. డిస్పెన్సర్ కి తాళం వేసి రెండు రోజులు గడుస్తున్న ఏ ఒక్క అధికారి కూడా విచారణ జరుపకపోవడం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమని అన్నారు.ఈఎస్ఐ కార్మిక శాఖ డైరెక్టర్ తక్షణం స్పందించి అద్దె బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని నిలిచిపోయిన వైద్య సేవలు తక్షణమే పున ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో నిరవధిక ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు దేవనంద్ సంతోష్ ఈఎస్ఐ డిస్పెన్సరీ వైద్య సిబ్బంది భీమ సదుపాయ రోగులు ప్రకాష్ శ్రీలత సాయమ్మ అరుణ సాయికుమార్ శ్రీధర్ మనోజ్ కుమార్ ఆనంద్ మన్నెంకొండ వీణ వెంకటయ్య రోహిత్ అరుణ్ భాగ్యమ్మ పద్మ జ్యోతి అలివేలమ్మ బూరన్ బీ తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీల గారడీలు

- సంక్షేమానికి మోడీ గ్యారంటీ అంటూ బీజేపీ నాయకులు
- కాంగ్రెస్ విజయతీరానికి 11 గ్యారంటీలు పక్కా అంటున్న నాయకులు
- తెలంగాణకు కేసీఆర్ గొప్ప గ్యారంటీ
- గెలుపుకోసం రాజకీయ పార్టీల పాట్లు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పార్లమెంటు ఎన్నికల సందడి ఉమ్మడి జిల్లాలో ఊపందుకున్నది. పదేళ్లపాటు కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు ప్రజలను నమ్మించడానికి పడరాని పాట్లు పడుతున్నాయి. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలలో పోటీ చేస్తోంది. ఇప్పటికే మోడీ వైఫల్యం పట్ల అటు కాంగ్రెస్ ఇటు బీఆర్ఎస్‌లు అభివృద్ధిపై విమర్శలు గుపిస్తున్నాయి. అయితే బీజేపీ మాత్రం రాజకీయ పార్టీల విమర్శలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దేశ ప్రజలకు మోడీనే గ్యారంటీ శ్రీరాముడే మాకు గెలుపుకు కారణం అవుతోంది అంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే మోడీ గ్యారంటీ అయితే 10 ఏళ్లుగా ఈ జిల్లాను ఎందుకు పట్టించుకోలేదని రాజకీయ పార్టీలు ఎదురు దాడి చేస్తున్నాయి. ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని మాట మరిచారు. రూ.15 లక్షలు ఒక్కో భారతీయుని ఖాతాలో వేస్తామని ఇచ్చిన హామీకి పదేళ్ల పూర్తయ్యింది. ఇప్పుడు మళ్లీ మోడీ గ్యారంటీ పేరుతో ఎన్నికల గారడీ చేస్తున్నారు.తెలంగాణ తెచ్చిన పార్టీగా బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్, నీళ్ల నిధులు, నియామకాలలో ఈ మూడింటిలో పూర్తిగా విఫలం అయ్యింది. కేసీఆర్ గ్యారంటీ పేరుతో ఓట్లడిగినా.. ఓటర్లనుండి పెద్దగా స్పందన రావడం లేదు. ఇక ఆరు గ్యారటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రావడానికి మరో ఐదు గ్యారంటీలను ప్రకటించారు. రాష్ట్రంలో ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రూ. 5వందలకే గ్యాస్, 10లక్షల బీమా 200 యూనిట్ల వరకు ఉచిత ప్రయాణం అమలు చేసింది. ఇంకా రైతులకు రూ. 2 లక్షల రుణమాఫి చేయాల్సి ఉంది. ఇక కేంద్రంలో సైతం అధికారంలోకి రావడానికి ఐదు గ్యారంటీలను ఆది నాయకత్వం ప్రకటించింది.రాష్ట్రంలో మాట నిలబెట్టు కున్నాం. కేంద్రంలో సైతం ఐదు గ్యారంటీలను తూచ తప్పకుండా అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నారు. పాలమూరులో ఉన్న రెండు నియోజకవర్గాలలో త్రిముఖ పోటీ నెలకొంది. అయితే బీఆర్ఎస్ ఓటర్లంతా బీజేపీ వైపు మళ్లే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రచారం ఉధృతం చేశారు. ముఖ్యంగా ఆత్మీయ సమ్మేళనాల పేరుతో వివిధ రంగాల వారిని కూర్చోబెట్టి ఎన్నికలలో సహకరించాలని కోరుతున్నారు.

పాలమూరులో గ్యారంటీల పేరుతో రాజకీయ నాయకులు గారడీలు మొదలు పెట్టారు. రాజకీయ చవకబారు మాటలకు ఓటర్లు నమ్మే స్థితిలో లేరు. అందుకే ఇచ్చిన హామీలకు మేము గ్యారంటీ అంటూ... నాయకులు ప్రజలకు బరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గత పదేళ్లలో మోడీని చూసే ఓటేసిన ఓటర్లు మరోసారి మోడీకి ఓటేస్తే...మాకు కల్గే ప్రయోజనం ఏమిటని ఓటర్లు ప్రశ్నిస్తున్నారు.తెలంగాణలో అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీలు అమలు చేశామని కేంద్రంలో అధికారంలోకి వస్తే.. ఐదు గ్యారంటీలు అమలు చేసి సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రజలను నమ్మించే యత్నం చేస్తున్నారు.ఉద్యమం ద్వారా తెలంగాణ సాదించిన కేసీఆర్ తెలంగాణకు గ్యారంటీ అని బీఆర్ఎస్ నాయకులు నమ్మబలుకుతున్నారు.గత పదేళ్లలో అధికారంలో ఉన్న పార్టీలు ఏమేరుకు అమలు చేశాయి తిరిగి వీరికి ఓటేస్తే... అభివృద్ధి జరుగుతుందా అంటూ... ఓటర్లు రాజకీయ పార్టీలను ప్రశ్నిస్తున్నారు.

రాజ్యాంగాన్ని మార్చాలంటున్న వారిని మార్చేద్దాం

- 10న రాజ్యాంగ రక్షణ దండోరా
- తెలంగాణ ఎంఆర్‌పీఎస్ ఫౌండర్ కార్యదర్శి దేవని సతీష్ మాదిగ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తున్న బీజేపీని ఓడించకపోతే మన రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని ఎంఆర్‌పిఎస్ ఫౌండర్ కార్యదర్శి దేవని సతీష్ మాదిగ ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.బీజేపీకి 4 వందల సీట్లు కట్టబెడితే.. రాజ్యాంగాన్ని మార్చేందుకు వీలుంటుందని ఆపార్టీ పెద్దలు ఎంపిలు పలుమార్లు సభలో ప్రకటనలు చేయడం ఆందోళన కల్గిస్తోం దని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యంగ స్థానంలో మనుధర్మశాస్త్రాన్ని ఏర్పాటు చేసి సనాతన దర్మం పేరుతో కులమతాలకు ఆజ్యం పోస్తారని ఆయన హెచ్చరించారు. కేంద్రంలో ఉన్న బీజేపీకి తోడుగా బీఆర్ఎస్ తయారయ్యిందని గతంలోనే రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరం ఉందని మాజీ సిఎం కేసీఆర్ అనడం ఆందోళన కల్గించే అంశమన్నారు. బీజేపీ అధికారంలో వచ్చిన మొదటి నుండి రాజ్యాంగాన్ని సమీక్ష చేస్తామని చెప్పడం మనం చూస్తున్నామన్నారు. అందుకే పార్లమెటు ఎన్నికలో బీజేపీని ఓడిస్తే.. రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని ఆయన గుర్తు చేశారు. 50 శాతానికి మించి రిజర్వేషను ఉండరాదనే నియంత్రణను తొలగించి కులగణన తర్వాత ఎవరు ఎంత శాతం ఉన్నారో వారికి అంత శాతం కెటాయించాలని ఆయన సూచించారు.ముస్లీంలకు రిజర్వేషను తొలగించి వారిని అబద్రతకు గురి చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. దేశానికి స్వతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రేస్ పాలనలో రాజ్యాంగం పట్ల విలువలు ఉండేవని ఇప్పుడు చీటికి మాటికి రాజ్యాంగంపై నిప్పులు కక్కడం బీజేపీ దుర్మార్గమైన విధానలకు నిదర్శనమన్నారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే.. పబ్లిక్ సెక్టార్ నుండి ప్రయివేటు సెక్టార్‌గా మార తుందన్నారు. ఒకే మతం ఒకే దేశం ఒకే ప్రజా అంటూ.. ప్రజలు మభ్యపెట్టే యోచనలో బీజేపీ ఉంద న్నారు. బీజేపీ ఏలుబడిలో పేదలు మరింత పేదలుగా ధనికలు మరింత కార్పోరేటు శక్తులుగా మారారని ఆయన అన్నారు. అందుకే తెలంగాణ మాదిగ దండోర ప్రజాసంఘాల వేదిక, కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జరిగే డప్పుల వాయిద్యం, రాజ్యంగ రక్షణ కార్యక్రమం విజయ వంతం చేయాలని కోరుతున్నాం.

అభివృద్ధి కి బాటలు వేసుకుందాం : ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్:అన్ని రంగాల్లో అభివృద్ధికి బాటలు వేసుకుందాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం మహబూబ్ నగర్ గ్రామీణ మండలం పరిధిలోని కోడూరు, అప్పాయి పల్లి, ఓబులాయిపల్లి గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన చేశారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సీపీఐ(ఎం) కురుమూర్తి, బెక్కరి మధుసూదన్ రెడ్డి, రమేష్ , మల్లు నర్సింహ్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శేఖర్ నాయక్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, తులసి రాం నాయక్, ప్రతాప్ రెడ్డి, తెలుగు గూడెం ఆంజనేయులు, శేకర్ రెడ్డి అనిల్ రెడ్డి రవి నాయక్,, బద్రు నాయక్ , కురుమయ్య, ధర్మాపూర్ నర్సింహ్మారెడ్డి, మహ్మద్ ఖాజా, మాజీ సర్పంచ్ గోవింద్ యాదవ్ , పోతన్ పల్లి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ : దేశానికి అన్నం పెట్టే రైతన్నల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలకు మార్కెట్ కు తెచ్చిన వరి ధాన్యం కొందరిది తడవడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న ఆయన మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు ను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి సందర్శించారు. తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో పాటు అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలకుధాన్యంపై తార్పాల్ కప్పినప్పటికి అదృష్టవ శాతు ఆరు బయట ఆరబోసిన కొద్ది పాటి వరి ధాన్యం తడిసిందని ఆయన చెప్పారు. తడిసిన ధాన్యాన్ని కూడా అదే మినిమం సపోర్ట్ ప్రైస్ తోనా కొనేవిధంగా మార్కెట్ సెక్రటరీ,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తో మాట్లాడ డం జరిగిందని ఆయన చెప్పారు. మిగిలిన ధాన్యాన్ని మొత్తం కొనాలని కెసిపి సెంటర్ల ద్వారా కూడా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండాకాలం అనే అలసత్వం ఉండకూడదని అటు అధికారులు కానీ, రైతులు కానీ తగు విధంగా ప్రాథమిక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మార్కెట్ లో నిత్యం జరుగుతున్న క్రయ విక్రయాల మీద దృష్టి సారిస్తున్నామని, అటు రైతు లు మరియు రైస్ మిల్లర్స్ ఎవ్వరూ నష్టపోకుండా తగు విధంగా చర్యలు తీసుకుం టామని ఆయన చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మన మహబూబ్ నగర్ మార్కెట్ ద్వారా రికార్డ్ స్థాయిలో ధాన్యం క్రయవిక్రయాలు జరిగినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, ఐదు ఎకరాల భూమి ఉన్న రైతుల కు రైతుల బంధు డబ్బులు గత మూడు నాలుగు రోజులనుండి పడ్డాయని , రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోగా చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సి హెచ్ కృష్ణయ్య, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీ ప్రభుత్వం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



దివ్యాంగుల సంక్షేమాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్, పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి అధ్యక్షులు ముత్తినేని వీరయ్య విమర్శించారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా చైర్మన్ ముతినేని వీరయ్య మంగళవారం జిల్లా కేంద్రానికి వచ్చారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులకు మొదట పింఛన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ కులాల అభివృద్ధికి కృషి చేసిం దన్నారు. అనంతరం చైర్మన్ వీరయ్యను ఘనంగా సన్మానం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు తెలుగు వెంకటేష్, నాయకులు బురాణప్ప, నరసింహులు, నగేష్ గౌడ్, పాండు నాయక్, శంకర్ నాయక్, హనుమంతు, వెంకటేష్, కృష్ణయ్య, దేవేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీనీ ఓడించి, కాంగ్రెస్ పార్టీని గెలిపించండి : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



దేశంలో ఉన్న మతోన్మాది బీజేపీ పార్టీని ఓడించి కాంగ్రెస్ ను గెలిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు నిరుద్యోగులను పట్టించుకోని నాధుడు లేదని వాపొయ్యారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నమ్మించి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను పూర్తిగా మర్చిపోయారన్నారు. ఉద్యోగం నోటిఫికేషన్ భర్తీ చేయాలని ఆందోళనకు దిగిన నిరుద్యోగులపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారు. ఎన్నికలు రాగానే కులలు,మతాల. మధ్య చిచ్చు పెట్టి ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యను కాషాయకరణం చేస్తానని చెప్తున్నారు. నూతన విద్యా విధానం రద్దయ్యే వరకు పోరాటం ఆగదని వారు తెలిపారు. నూతన విద్యా విధానం దేశంలో అమలయితే పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు విద్యా అందకుండా పోతుందని వారు అన్నారు. దేశంలోని సైన్స్ ను డెవలప్మెంట్ కాకుండా మూఢ నమ్మకాన్ని ముందుకు తెస్తున్నారని తెలిపారు. మొదటిసారి అధికారంలోకి వచ్చేటపుడు ఇండియా, పాకిస్తాన్ మధ్య చిచ్చులు పెట్టి ఇరు వర్గాల మధ్య దాడులు చేయించి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ ,రిజర్వేషన్ పూర్తిగా రద్దు చేస్తామని బహి రంగంగా చెబుతున్నారు.బీజేపీని దేశం నుండి తరిమికొట్టే రోజులు వస్తున్నాయని వారు తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో బీజేపీ ఎంపీ అభ్యర్థులను ఓడగొట్టి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. భారత రాజ్యాంగం రిజర్వేషన్లు మరియు పాత విద్యా విధానం కాపాడుకోవాలి. అంటే మనమందరం కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో వచ్చే విధంగా మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించండి"

నవతెలంగాణ-అమరచింత



ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగాలకు అప్పజెప్పి కార్పొరే ట్లకు ఊడిగం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ(ఎం) అమరచింత మండల కార్యదర్శి జిఎస్ గోపి పిలుపునిచ్చారు.మంగళవారం అమర చింత మున్సి పాలిటీలని పదోవ వార్డులో పార్లమెంటు ఎన్నికల ప్రచార భాగంలో ఆయన మాట్లా డుతూ పదేళ్ల పాలనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిరుద్యోగు లకు ఉద్యోగాలు కల్పిస్తామని ఆశలు కల్పించి నిరుద్యోగులను నట్టేట ముంచిన నరేంద్ర మోడీని తగిన గుణపాఠం నేర్పాలని నిరుద్యోగులకు పిలుపు నిచ్చారు.కార్మిక కర్షక హక్కులను హరిస్తూ కార్మికకులకు తీవ్ర నష్టం చేసేటట్లు బిజెపి ప్రభుత్వం కుట్ర చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకు లు టీవీ రవి, జలగరి రాములు, సుధాకర్, కే శ్రీను, తిరుమల దామోదర్, వెంకటన్న రవి, మహమూద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా

అమరచింత:మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 20 మంది బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బీఆర్ఎస్ అమరచింత పట్టణ ఉపాధ్యక్షులు మహిపాల్, మండల ఉపాధ్యక్షులు దీని కుమార్, కమలాకర్ గౌడ్ లు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ అమరచింత పట్టణ అధ్యక్షులు నర్సింలు గౌడ్ కు రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేండ్ల బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలన్నీ అన్నిటిని పై నిర్లక్ష్యం చేస్తూ పట్టణంలోని నలుగురు బి ఆర్ ఎస్ నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. దళిత బంధు, మైనార్టీ బందు, బీసీ బందు, గృహలక్ష్మి సంక్షేమ పథకాలలో అక్రమ దారిలో డబ్బులు వసూలు చేసి అనర్హు లను గుర్తించి నిజమైన లబ్ధిదారులకు మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దృష్టికి తెచ్చిన లాభం లేకుండా పోయిందని వారు విచారణ వ్యక్తం చేశారు. ఇప్పటికీ కూడా ఆ నలుగురు తీరు మారకుండా ఏకచత్రాధిపత్యం వహిస్తూ ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నందుకు మేమందరం ఏకాభిప్రాయంతో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేసిన వారిలో ఎం శ్రీను, కేపీ గోపి, కాజా, మహమూద్ బుక్క సయ్యద్ తదితరులు ఉన్నారని తెలిపారు.

అభివృద్ధికి ఆరాట పడిన' మన్నె శ్రీనివాస్ రెడ్డి '

మదనాపురం :బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఎంపీగా కొనసా గుతున్న మహబూబ్ నగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపుతోనే అబివృద్ధి సాధ్యం అవుతుందని సర్పంచ్ శివ శంకర్ అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో మంగళవారం నాడు మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపటారు.గత ఐదెండ్లుగా మన్నె శ్రీనివాస్ రెడ్డి పార్లమెంటులో తెలంగాణ తరపున గొంతుక అయ్యి మహబూబ్ నగర్ పార్లమెంటు పరిది అబివృద్ధికి ఎన్నో అభివృద్ధి పనులు చేసి శ్రీకారం చుట్టారన్నారు.బిజెపి నరేంద్ర మోడి ప్రజా పాలనను భ్రష్టు పట్టించిందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాసులు, నాయకులు భరత్ యాదవ్,రామ చంద్రయ్య,మహేందర్,రాము,అశోక్, నవీన్, వెంకటేష్, యువకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనకే పట్టం కట్టండి

పెబ్బేరు : రాష్ట్రంలో దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చిన పార్టీకే పట్టం కట్టాలని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మార్నింగ్ వాక్ లో భాగంగా మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని 10వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, అరవింద్, రాజు, కురుమూర్తి, రాములు, అంజి, రమణ, వెంకటేష్, బోయ ముని తదితరులు పాల్గొన్నారు.

ఆదాని, అంబానీ ఆస్తుల రక్షణకే నరేంద్ర మోడీ"

- సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం.

అమరచింత: ఆదాని, అంబానీ ఆస్తుల రక్షించేందుకు గాను దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నాడని సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం ఆరోపించారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని నాగుల్ కడుమూరులో పార్లమెంటు ఎన్నికల ప్రచారం చేస్తూ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో ఆయన మాట్లాడుతూ కార్మిక కర్షక హక్కులను అరెస్టు బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కుదింపు చేస్తూ కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లె టట్లు నల్ల చట్టాలను తెచ్చారని బీజేపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్ లను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మల్లేష్, కుతుబ్, ఎర్రన్న, సౌలు, నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుని పరామర్శించిన నాయకులు

మదనాపురం:మదనాపురం మండలంలోని శంకరమ్మ పేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ డబ్బ కృష్ణయ్య ఇటీవల కిడ్నీలో స్టోన్స్ ఉండటం వల్ల ఆపరేషన్ చేయించుకొని ఇంటికి డిచార్జ్ అయ్యారు.విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ మండల నాయకులతో కలిసి డబ్బ కృష్ణయ్యను మంగళవారం పరామర్శించారు.చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం ధైర్యానిచ్చారు.పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు,మండల యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ రామన్నాడ్ కురుమూర్తి,సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,బాలకృష్ణ, జమ్ములు,శ్రీను,గాండ్ల రాము,హర్షవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్ గ్రామధ్యక్షుడి తండ్రి మృతి

మదనాపురం:మండలంలోని దంతనూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చుక్క కృష్ణయ్య తండ్రి చుక్క మన్నెం మంగళవారం నాడు మృతి చెందాడు.విషయం తెలుసుకున్న జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ మండల నాయ కులతో కలిసి చుక్క కృష్ణయ్య ఇంటిని పరామర్శించి మృతుడి భౌతిక కాయా నికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు.పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు,మండల యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ రామన్నాడ్ కురుమూర్తి,సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,బాలకృష్ణ, జమ్ములు,శ్రీను,గాండ్ల రాము,హర్షవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోండి

పెబ్బేరు:ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. ఓటు అనే ఆయుధంతో సరైన నాయకుడిని ఎన్నుకుంటే ఐదు సంవత్సరాలు ప్రజల కోసం పనిచేస్తారు. భగభగ మండుతున్న ఎండల్లో వెళ్లి ఓటు వేయాల అని ఇంట్లో కూర్చుంటే నష్టపోయేది ప్రజలే నాయకుల తలరాతలు మార్చేందుకే ప్రజాస్వామ్యం ఓటు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరికి కల్పించింది అన్న విషయం మరవరాదు. ప్రజలకు పనిచేసే ప్రభుత్వం నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజలకు అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలి. డబ్బులకు మద్యం సీసాలకు అమ్ముడుపోతే మన ఓట్లతో గద్దెనెక్కినాక వారు మనను మర్చిపోతారు. ఎన్నికల అధికారులు సైతం పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. మరి ముఖ్యంగా చల్లటి తాగునీటిని, క్యూలైన్లో ఎండ తగలకుండా ఏర్పాట్లు చేయాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ఓటు అనే ఆయుధంతో తీర్పు చెప్పాలి. ప్రతి ఒక్కరు ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవాలి.

ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చింది 'కాంగ్రెస్ '

అమరచింత: వ్యవసాయ కూలీలకు ప్రత్యేకంగా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చింది కాంగ్రెస్ యే అని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్ తెలిపారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని ధర్మపూరులో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల బిజెపి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కూలీలకు సరియైన ఉపాధి అవకాశాలు కల్పించకుండా కూలీలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి, బీఆర్ఎస్ లను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండలం కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పోసిరి గారి విష్ణు, ధర్మాపూర్ గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు, శివ, శ్రీను, వడ్ల బ్రహ్మయ్య, బాలన్న, మోహన్ రెడ్డి, దేవర్ల వెంకటన్న, అంజి, జమ్ములు తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో వడదెబ్బతో వ్యక్తి మృతి

అమరచింత: అమరచింత మున్సిపాలిటీలోని ఏడో వార్డుకు చెందిన మౌలాలి (54) సోమవారం సాయంత్రం వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మౌలాలి ప్రతిరోజు బిక్షాటన చేస్తూ కుటుంబ పోషణ చేస్తున్నట్లు విచారం వ్యక్తం చేస్తూ తెలిపారు. సోమవారం మరికల్ మండల కేంద్రంలో జరుగుతున్న వారాంతపు సొంతకు ఉదయమే వెళ్లి ఆరోజు సాయంత్రం ఇంటికి వచ్చాడని, తీవ్ర వరదెబ్బకు గురై వాంతులకు చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, వడదెబ్బకు గురైన ఆ వ్యక్తి ఆరోజు సాయంత్రమే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

శ్రీనివాసరెడ్డిని బలపరచండి : బీఆర్ఎస్

ఆత్మకూరు. :ఆత్మకూరు పట్టణ ,గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేసి మన్నే శ్రీనివాసరెడ్డి గెలిపించాలని కోరారు. ఆత్మకూరు పట్టణంలోని రెండో వార్డు నందు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ ,రవి, రాజకుమార్ ,హుస్సేన్, ఆత్మకూరు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ,నాలుగో వార్డ్ నందు కురుమూర్తి ,మల్లేష్ ,పి రమేష్, ఐదో వార్డు నందు కౌన్సిలర్ పోషన్న, జానకి రాములు, సోంబాబు ,కిషోర్, శ్రీను, 9వ వార్డు నందు రామకృష్ణ ,ఆరో వార్డు నందు మాజి వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అదే విధంగా ఆరెపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ కోటేశ్వర ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు .ఇటి కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మాటలు పెద్దలకు వరాలా..?

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట అంజనేయులు
- సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ - వనపర్తి

పదేళ్ల కాలంలో బీజేపీ ప్రభుత్వం పేదలకు మాటలు చెప్పడం పెద్దలకు వరాలను కురిపించడం చేసిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అన్నారు. వనపర్తి పట్టణంలోని 21 వార్డు దళితవాడలో వీధి సమావేశం నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. భగత్ సింగ్ నగర్ 22వ వార్డులో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధానంగా మే 13న తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో బిజెపిని ఓటుతో ఓడిద్దాం.. ప్రజలను గెలిపిద్దా మని నినదిస్తూ విస్తృతమైన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత 10 ఏళ్ల నుండి బిజెపి పాలన లో పేదలకు మాటలు పెద్దలకు వరాలు ఇస్తూ మోసం చేశారని విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారని పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేశారని విమర్శించారు. రైతులకు వ్యతిరేకంగా మూడు వ్యవసాయ చట్టాలు తెస్తే 13 నెలలు రైతులు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసి 750 మంది ప్రాణాలు కోల్పోయి చట్టాలను వెనక్కి కొట్టారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వేషభాషల పటాటోపాలతో ప్రపంచ దేశాల్లో ప్రచారం చేసుకోవడం తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించింది లేదని, యువతకు కొలువులు లేక కొటిగట్టుతుంటే పరిష్కారం చూపలేదని ప్రతి ఏటా ఇస్తామన్న రెండు కోట్ల కొలువులు ఇవ్వలేదని, ఇంటింటికి అయోధ్య అక్షింతలు మాత్రం ఇచ్చి పంపిండని అభివృద్ధిలో ఇతర దేశాలు పోటీ పడుతుంటే ధరల పెరుగుదలతో పోటీపడే స్థితికి మన దేశాన్ని దిగజారని విమర్శించారు. సొమ్మొకడిది సోకొకడిదని ఈ దేశంలో పేద మధ్యతరగతి ప్రజల పొ ట్టగొట్టి కార్పొరేట్ గరిసెలు మాత్రం నింపుతున్నారు. ఒకే దేశం ఒకే పన్ను అని జీఎస్టీని తెచ్చి ప్రతి సరుకు మీద పన్ను విధించారని కానీ పెద్దలకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు. మనకు మాత్రం తినే తిండి మీద ,ఉప్పు, పప్పు మీద, నూనెలు, కూరగాయల మీద, పండ్లు తోముకునే పేస్టు మీద, పడుకునే మంచం మీద, చదువుకునే పుస్తకాల మీద రోగం, వచ్చి హాస్పిటల్ కి వెళ్తే డాక్టర్ ఫీజు మందులు ,ఆఖరికి పసిపిల్లల పాల ప్యాకెట్ల మీద కూడా దయ దాక్షిణ్యాలు లేకుండా పన్నుల మీద పనులు వేసి సామాన్యుల వెన్ను విరుస్తున్నారని విమర్శించారు. కూరగాయల బండి అన్న తేడా లేదు. శవ పేటికలంపై కూడా జీఎస్టీ పన్ను వేసింది. కేంద్ర ప్రభుత్వం 47 ఏళ్లుగా ప్రజలు దాచుకున్న సేవింగ్స్ ని కూడా జీఎస్టీ ద్వారా దొంగలు కొట్టేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వనపర్తి పట్టణ నాయకులు గంధం మదన్, జి. గట్టయ్య, ఏం మన్యం, నందిమల్ల రాములు, ఎల్ .బిసన్న, ఈ. పురుషోత్తం, డి బాలరాజు, శేషయ్య, జి .మన్యం, రేముద్దుల మన్యం పాల్గొన్నారు.

విద్యతోనే ప్రతి విద్యార్థికి మంచి గుర్తింపు

- ప్రజాశక్తి మాజీ ఎడిటర్ ఎస్.వినయ్‌కుమార్
- నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో టాపర్ విద్యార్థులకు సన్మానం



వనపర్తి : విద్యా రంగంలో రాణించిన ప్రతి విద్యార్థికి మంచి గుర్తింపు లభిస్తుందని, తద్వారా మంచి భవిష్యత్తును పొందే అవకాశం ఉందని ప్రజాశక్తి మాజీ ఎడిటర్ ఎస్ వినయ్ కుమార్ సూచించారు. వనపర్తి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచిన నాయి బ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులను వనపర్తి జిల్లా కేంద్రం రాంనగర్ కాలనీలోని రామాలయం వద్ద నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని, దాన్ని సాధించేందుకు అవసరమైన కృషి చేస్తూ ముందుకెళ్తే సాధించలేనిది ఏమీ లేదన్నారు. లక్ష్యం లేకుండా చదవడంతో కొంతవరకు మాత్రమే జ్ఞానాన్ని పొందగలుగుతారన్నారు. లక్ష్యాన్ని సాధించేందుకు కృషి, పట్టుదల ఎంతో ముఖ్యమన్నారు. అనంతరం పదవ తరగతిలో 9.8 పాయింట్ల నుండి 10/10 సాధించిన విద్యార్థిని విద్యార్థులు, ఇంటర్మీడియట్లో 900 మార్కుల నుండి 1000 మార్కుల వరకు సాధించిన విద్యార్థులు శశాంక్, చాణక్య, సంగీత, భువనేశ్వరి, ఎం మనోహర్, వి అనిషా లను సన్మానించి, ప్రశంసా పత్రం పారితోషికాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అశ్విని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సదుల నాగరాజు, జిల్లా గౌరవాధ్యక్షుడు మందపురం కృష్ణయ్య, టౌన్ అధ్యక్షుడు మోహన్, టౌన్ ప్రధాన కార్యదర్శి మహేందర్, టౌన్ గౌరవ అధ్యక్షుడు రామస్వామి, వివిధ మండలాల నుంచి అధ్యక్షులు కార్యదర్శులు, నాయి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- సీపీఐ(ఎం) నాయకులు పరమేశ్వరచారి,మండ్ల బాలస్వామి



వనపర్తి : ఈనెల 13 తారీకు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాని గద్దె దింపాలని సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు పరమేశ్వరాచారి, సిపిఎం సీనియర్ నాయకులు మండ్ల బాలస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో కేంద్ర బిజెపి ప్రభుత్వం చేసిన అరాచకాలను బుక్ రూపకంగా శంకర్ గంజి, కమాన్ చౌరస్తా, గాంధీ చౌక్ ఏరియాలో బుక్ లు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వరా చారి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానికి ఓటు వేస్తే కార్మికుడు రైతుకు మామూలు జనాలకు జరిగే నష్టాలపై వివరించారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని సుమారు రైతులు 14 నెలల పాటు ఎండనక వాననక చలికి సుమారు 670 మంది రైతులు చనిపోయారని గుర్తు చేశారు. ఢిల్లీలో ధర్నా చేసే రైతులకు తిండికి నీటికి ఇబ్బందులకు గురిచేసి చిత్రహింసలు పెట్టిందన్నారు. అయినా రైతులు పట్టుదలతో నిరసన వ్యక్తం చేయడంతో వెనక్కి తగిన మోడీ ప్రభుత్వం ధర్నాను విరమించేందుకు చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ నేటికీ వాటిని పార్లమెంటులో వెనక్కి తీసుకుంటున్నట్లు చర్చలు లేదని చెప్పారు. జన్ ధన్ ఖాతాలు తీస్తే ఒక్కొక్కరి అకౌంట్లో 14 లక్షలు వేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. నోట్ల మార్పిడి వల్ల ధనికులకు మేలు జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం రైల్వే విమానాలు ప్రైవేట్ పరం చేస్తూ బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న బిజెపి ప్రభుత్వానికి రేపు జరగబోయే ఎన్నికల్లో మతాలను రెచ్చగొట్టే బిజెపికి సరైన గుణపాఠం చెప్పాలని కేంద్రంలో కూటమిలో భాగమైన కాంగ్రెస్కు మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీల్లో ఉన్న మల్లు రవికి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వనపర్తి పట్టణ సీపీఐ(ఎం) పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

ఉపాధి హామీ పని దినాలు పెంచాలి

ఆత్మకూర్: ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలి 600 రూపాయలు కూలి పెంచాలి 10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి బకాయి పడ్డ కూలీ వారి ఖాతాల్లో వెంటనే జమ చేయాలి పనిచోట వసతులు కల్పించాలి పార గడ్డపార తట్టలు పనిముట్లు ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవ సాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు ఈరోజు మంగళవారం ఆత్మకూరు మండలం పల్లి గ్రామంలో చెరువు కాలువ పనుల దగ్గరికి వెళ్లి ఉపాధి కూలీలు చేస్తున్నా పని పరిశీలించి అక్కడి సౌకర్యాలను ఇప్పటివరకు ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది మార్చి నుంచి



పని ప్రారంభమైనప్పటికీ ఇంకా రెండు మూడు వారాల కూలీల కూలి చెల్లించడంలో జాప్యం జరుగుతోంది జాప్యం వల్ల కూలి 100, 150 ,180, కూలి కూడా రాకపోవడం వల్ల పనిచేయడానికి ఆసక్తి చూపటం లేదు కాబట్టి ప్రస్తుతం చెల్లిస్తున్న కూలీ 300 కూలీల ఖాతాలో జమ చేయాలి వారం వారం కూలి చెల్లించాలి. పనిముట్లకు చాలా దూరం వెళ్లాల్సి వస్తే చెల్లించాలి ,ఉపాధి పనిని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి. గ్రామ పరిసరాల పరిశు భ్రత కూడా ఉపయోగించాలి. తదితర సమస్యలను అధికార యంత్రాం గం ప్రభుత్వం పరిష్కరించాలని లేనిచో కూలీల ఆగ్రహానికి గురికాల్సి వస్తుందని కోరినారు కావున మండల అధికారులు జిల్లా అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీలకు పని కల్పించే పని కల్పించే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంజుల, చెన్నమ్మ ,పద్మమ్మ ,సుజాత ,సరోజ ఆంజనేయులు ,బుచ్చమ్మ ,బుచ్చమ్మ ,సౌరమ్మ శాంతమ్మ ,లక్ష్మమ్మ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

వీపనగండ్ల: నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని పుల్గర్ చర్ల, కల్వరాళ్ల, గోపాల్ దిన్నె, గోవర్ధనగిరి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కుమారుడు మల్లు సిద్ధార్థ్ , ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్ మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జూపల్లి అరుణ్, మల్లు సిద్ధార్థ మాట్లాడుతూ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలిస్తే పలికే నాయకుడు డాక్టర్ మల్లురవి అని వారిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి పార్టీ నేతలు మహిళలకు సీరియల్ పంచుతున్నారు కానీ అదే పక్క రాష్ట్రం మణిపూర్‌లో మాత్రం మహిళలను కించ పరుస్తూ చీరలు లేకుండా ఊరేగిస్తున్నారని విమర్శించారు బిజెపి ప్రభుత్వం కులాల మతాల మధ్య చిచ్చులు పెడుతుందన్నారు బి ఆర్ ఎస్ పార్టీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గతంలో కెసిఆర్ తెలంగాణలో ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పి సంవత్సరాల సర్వీస్ వదిలి వచ్చి ఆరు సంవత్సరాల సర్వీస్



వదిలి వచ్చి బీఎస్పీ పార్టీలో చెరి బి ఆర్ఎస్ పార్టీ నేతలను పోటు పోటు తిట్టి ఎన్నికల ఓటు మీ పాలు అయి ఇప్పుడు పదవుల కోసం కెసిఆర్ పంచన చేరిన ఆర్ ఎస్ పి కేవలం పార్టీ మారారని అన్నారు నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం జరగాలంటే పార్టీ నమ్ముకున్న డాక్టర్ మల్లురవిని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి పానగల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, చక్ర వెంకటేష్,, రమేష్ గౌడ్, పెంటయ్య నరసింహ, కుమ్మరి వెంకటయ్య బి వెంకట స్వామి, సుధాకర్ రెడ్డి, చుక్క కరుణాకర్, కమ్మరి స్వామి, డ్రైవర్ విష్ణు, శేఖర్, గురక కురుమయ్య, ఆలకుంట రాజు, మల్లెపూల నరసింహ, మద్దం గోపాల్ కలమూరు తిరుపతయ్య , ఆంజనేయులు, గోపాలకృష్ణ ,మల్లేష్, సుభాన్, మసూద్ ,దయాకర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ది నియంత పాలన: మంత్రి జూపల్లి



చిన్నంబావి : కేసీఆర్‌ది నియంత పాలను చేస్తూ ప్రజలను దోచుకుంటున్నాడని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని పెద్దదగడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్‌లో మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి .ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ గతంలో కెసిఆర్‌ను ఒక నియంత, గడిల పాలన అని విమర్శించి ఇప్పుడు ఆయన గడిలో బంది అయ్యాడు.కెసిఆర్ నియంత పాలను చేస్తూ ప్రజలను దోచుకుంటున్నాడు అని ఎన్నో సందర్భాల్లో మాట్లాడిన ప్రవీణ్ కుమార్ నేడు అదే నియంత కెసిఆర్ గడిలో బందీ అయ్యాడు అని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలను రద్దయి తాయని గతంలో కేసీఆర్ తప్పుడు ప్రచారం చేశారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అయిందని అన్ని పథకాల అమలు చేస్తున్నామని ఇది చూసి అయిన కేసీఆర్ వాస్తవాలు తెలుసుకోవాలని ఆయన అన్నారు. ప్రవీణ్ కుమార్ కు ఓటు వేస్తే కెసిఆర్ కు వేసినట్టేనని, కెసిఆర్ ఆ సీట్ ను కేంద్రంలో ఉన్న బిజెపి కి అమ్ముకుంటాడు అని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలంటే మల్లు రవి ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈనెల తొమ్మిదవ తేదీలోపు రైతుబంధు డబ్బులు వేస్తానని మాట ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం నిన్నటి నుంచి రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో జమవుతున్నాయని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి మాట నిలబెట్టుకుంటామని అన్నారు కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ జెడ్పిటిసి కృష్ణప్రసాద్ యాదవ్, మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్ శ్రీలత రెడ్డి పాల్గొన్నారు

ఐదు నెలలు అయినా ఆరు గ్యారంటీలు ఎక్కడ

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

పెబ్బేరు:తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్న ఆరు గ్యారెంటీలు అమలు ఎక్కడ చేశారు అని టిఆర్ ఎస్ నేత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళ వారం పెబ్బేరు మండలంలోని వైశాఖ పూర్,తోమాలపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భ ంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికార ంలోకి వచ్చిందని, వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న ముఖ్య మంత్రి అయిదు నెలలైనా ఆరుగ్యారెంటీలు అమలు చేయలేదని, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. మరోసారి కాంగ్రెస్కు ఓటు వేస్తే ఇచ్చిన హామీలన్నీ అమలు చేయరని ఈ ఎన్నికల్లో బుద్ధి చెబితే హామీలు అమలు చేస్తారని ప్రజలకు వివరించారు. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేసింది కాబట్టే ఓట్లు అడుగుతు న్నామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయ కుండా కేసీఆర్ ప్రభుత్వాన్ని తిట్టడం గానే కాలం గడుపుతున్నారు అని విమర్శిం చారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమర్థుడు, జ్ఞానవంతుడు, అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిని గెలిపిస్తే అభివృద్ధికి కృషి చేస్తాడని అన్నారు.ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యో గాన్ని వదిలి విద్య అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపిస్తే అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి, వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, మండల ఎన్నికల ఇన్చార్జి అరుణ, సర్పంచ్ గోవింద నాయుడు నాయకులు వనం రాములు యాదవ్, పెద్దింటి వెంకటేష్ వడ్డే రమేష్, పుట్ట బాలరాజ్, రవీందర్ యాదవ్, మధు, మొగులయ్య వీరస్వామి, పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌ని చిత్తుగా ఓడించండి

పాన్‌గల్ : మతోన్మాదం బీజేపీని, బీఆర్ఎస్ చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరుతూ పాన్గల్ మండలం తెల్లాలపల్లి తండాలులో మంగళవారం సీపీఐ(ఎం) కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం సీపీఐ(ఎం) నాయకురాలు చిట్టెమ్మ,జిల్లా కమిటీ సభ్యు లు ఎం బాల్య నాయక్ మాట్లాడుతూ బీజేపీని,బీఆర్ఎస్ ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 10 సంవత్సరాల కాలంలో బిజెపి పాలన ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. కేవలం మతోన్మాదం తీర్పు ప్రజలను రెచ్చగొట్టి కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించడం తప్ప సామాన్య ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.దళితులు గిరిజనులపై రోజురోజుకు దాడులు కొనసాగు తున్న తప్ప బిజెపి పాలనలో గిరిజల్లుకు దళితులకు చేసింది ఏమీ లేదని విమర్శించారు .బీజేపీ,టిఆర్ఎస్‌ని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి ని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబు నాయక్ రాజు నాయక్ మాజీ సర్పంచ్ శాంతమ్మ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

చేతి గుర్తుకు ఓటు వేయండి : కాంగ్రెస్

నవతెలంగాణ- **ఆత్మకూరు**

ఆత్మకూరు పట్టణ ,గ్రామాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేతి గుర్తుకు ఓటు వేసి వంశి చంద్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆత్మకూరు పట్టణంలోనీ మొదటి వార్డు ఖానపురం నందు నందు రామలక్ష్మారెడ్డి, నాగేశ్వర రావు, రవీందర్ రెడ్డి, భగవంతు ,అంబేద్కర్, మూడో వార్డు నందు రవికాంత్ ,గొల్ల శ్రీను, తెలుగు శ్రీనివాసులు, నరసింహ ,నాలుగో వార్డ్ నందు పుల్లారి మంజుల, అశోక్ ,పి శ్రీనివాసులు, ఐదో వార్డు నందు ఈర్లదిన్నె శ్రీనివాసులు, అంజి, మణి వర్ధన్ రెడ్డి , ఆరో వార్డు నందు మేదరి శ్రీనివాసులు, 9వ వార్డు నందు కొండన్న ,కృష్ణదాస్,పదో వార్డు నందు సుదర్శనయ్య, నిరంజన్, జహంగీర్, జావేద్, తదితరులు పాల్గొన్నారు.



ఈదురుగాలుల బీభత్సం

నవతెలంగాణ-అచ్చంపేట

మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. సోమవారం రాత్రి కురిసిన గాలివానకి గ్రామంలో ఇంటి పైకప్పులు రేకులు కొట్టుకపోయాయి. జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మంగళవారం ఇండ్లను పరిశీలించారు. రేకులు కొట్టుకపోయిన ఇళ్లకు మళ్లీ రేకులు వేసుకునేందుకు సహాయం చేస్తానని బాధితులకు భరోసా కల్పించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ ఉన్నారు.

పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలి



నవతెలంగాణ- వంగూరు

పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని మంగళవారం మండలంలోని చౌదర్పల్లి, పోల్కంపల్లి, కోనాపూర్, సదాగోడ్, ఉల్పర, పోతారెడ్డి పల్లి, అన్నారం, జాజాల, రంగాపూర్ తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ రోడ్ షో, ప్రచారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారానికి మద్దతుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, మండల కార్యదర్శి బాలస్వామి, మండల కమిటీ సభ్యులు శివరాములు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బంధు అందరికీ పడుతుందని, ఆగస్టులో రూ.2లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి పూనుకున్నాడన్నారు. అదేవిధంగా మిగిలిన నాలుగు గ్యారంటీలను కూడా ప్రవేశపెట్టి వేగవంతం చేస్తామన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు, అల్వాల్ రెడ్డి, ఎంపీటీసీ రమేష్ గౌడ్, పాండురంగారెడ్డి, శంకర్ యాదవ్, హరీష్ రెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

జర్నలిస్టు రాము మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ- కందనూలు

అనారోగ్యంతో మృతి చెందిన నాగర్‌కర్నూల్ జర్నలిస్టు రాసాల రాము అకాల మృతి పట్ల నాగర్‌కర్నూల్ జర్నలిస్టులు సంతాపం తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సంతాప సభలో జర్నలిస్టు రాము చిత్రపటానికి పూలమాలలు వేసి జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ జర్నలిస్ట్ రాము వివిధ పత్రికల్లో నిస్వార్థంగా సేవలు అందించారని తెలిపారు. రాము మృతితో అనాధలైన కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సీనియర్ జర్నలిస్టులు కందికొండ మోహన్, కేఎస్ సురేష్, రామ్ లక్ష్మణ్, ఎండి. దర్వేష్, కొండ కింది మాధవరెడ్డి, ఖానా పురం ప్రదీప్, బాలస్వామి, వివిధ మాధ్యమాల జర్నలిస్టులు సహదేవుడు, సైదులు, వసీం, రియాజ్, రామకృష్ణ, వెంకట్, సుధాకర్ రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మల్లు రవి పరామర్శ



నవతెలంగాణ -కల్వకుర్తి

ఎమ్మెల్యే వాహనం ఢీకొని నరేష్ అనే వ్యక్తి మృతి చెందిన విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మంగళవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నరేష్ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, నాయకులు షానవాజ్ ఖాన్, తదితరులు ఉన్నారు.

ఈదురు గాలులతో మామిడికి నష్టం

నవతెలంగాణ- కోడేరు



మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఈదురుగాలులతో కురిసిన అకాల వర్షానికి మామిడి పంటకు అపార నష్టం వాటిల్లినట్లు పలువురు మామిడి రైతులు తెలిపారు. సోమవారం అర్ధరాత్రి ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన అకాల వర్ష బీభత్సానికి పలువురు రైతుల మామిడి పంటకు నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామానికి చెందిన నారాయణకు చెందిన 10 మామిడి చెట్లు, పర్వతాలకు చెందిన 30 మామిడి చెట్లు, శాంతమ్మకు చెందిన 30 మామిడి చెట్లు, అలాగే బాడుగ దిన్నె గ్రామానికి చెందిన బైరపోగు బాలపీరుకు చెందిన 12 మామిడి చెట్లు నేలకొరిగి విరిగిపోయినట్లు తెలిపారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



ఉప్పునుంతల : నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రా న్ని (సీహెచ్‌సీ) జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త (డీసీఎస్‌హెచ్) డాక్టర్ రమేష్ చంద్ర మంగళవారం ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అన్ని విభాగాలను పరిశీలించి రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. త్వరలోనే ఆస్పత్రికి వైద్యాధికారులను, తగిన సిబ్బందిని నియమించడానికి కమిషనర్‌కు సమాచారమిచ్చారు. ఆస్పత్రిలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆస్పత్రిలో నార్మల్ డెలివరీ సంఖ్యను పెంచాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శివలీల, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, స్టాఫ్ నర్స్, ఉప్పాత్, వెంకటమ్మ, నజీర్ సిబ్బంది పాల్గొన్నారు.

సాధ్యం కానీ హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



నవతెలంగాణ-అచ్చంపేట

సాధ్యం కానీ హామీలను ఇచ్చి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్యాహ్నం 3గంటలకు అచ్చంపేటకు వస్తున్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షోను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కచ్చితంగా లోక్‌సభ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇచ్చిన అవుతున్న రాష్ట్రాన్ని పరిరక్షించేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నారని త్వరలోనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, శంకర్ మాదిగ ఉన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన ఏర్పరుచుకోవాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు

మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణా తరగతులలో వారు మాట్లాడుతూ మాక్ పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలన్నారు. గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలూ ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్‌మెంట్ సరిగానే ఏర్పాటు చేశారన్నది పరిశీలించాలన్నారు. ఎక్కడైనా సాంకేతిక లోపాల వల్ల ఈవీఎంలు పనిచేయకపోతే, వాటి స్థానంలో వేరే ఈవీఎంలను ఎలా అమరుస్తున్నారన్నది పరిశీలన చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని,



టెండర్, ఛాలెంజ్ ఓటింగ్‌లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని సాధారణ పరిశీలకులు రుచేస్ జైవన్షీ, తెలిపినారు. 18 అంశాలకు సంబంధించిన నివేదికను ఎప్పటికప్పుడు జనరల్ అబ్జర్వర్‌కు నేరుగా పంపాలన్నారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమై, సాయంత్రం 6గంటల వరకు కొనసాగుతుందన్నారు. 6గంటల లోపు పోలింగ్ కేంద్రంలోనికి వచ్చిన ఓటర్లు ఇంకను మిగిలి ఉంటే, వారిని వరుసక్రమంలో నిలబెట్టి చివరి నుండి ముందు వరుసలో ఉన్న ఓటరు వరకు క్రమ సంఖ్య చీటీలు అందించి పోలింగ్ జరిపించాల్సి ఉంటుందన్నారు. ఈ అంశాలన్నింటినీ మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలన్నారు. ఈసీఐ మార్గదర్శకాల మేరకు మాక్ పోలింగ్ నిర్వహించి కంట్రోల్ యూనిట్ క్లియర్ చేశారా, వివిప్యాట్ స్లిప్స్ తీసి బ్లాక్ కవర్ లో సీల్ చేశారా, ఒక పార్టీకి ఒకరే పోలింగ్ ఏజెంట్ ఉన్నారా, ప్రిసైడింగ్ అధికారి టైం టు టైం డైరీ రాస్తున్నారా గమనించాలని, పోలింగ్ అనంతరం వివిప్యాట్, ఏవిఎంల సీలింగ్ సరిగ్గా జరిగిందా చూడాలన్నారు. 17-ఏ రిజిస్టర్ నిర్వహణ, పోల్ పూర్తి అయ్యేంత వరకు జరిగే ప్రక్రియపై నివేదికలు ఇవ్వాలని, ఎన్నికల నిర్వహణలో అవకతవకలు జరిగితే జనరల్ అబ్జర్వర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను చక్కగా అర్థం చేసుకుని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. జిల్లా ఎన్నికల ట్రైనింగ్ అధికారి గోపాల్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని గెలిపిరండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్థం పర్వతాలు

నవతెలంగాణ-కందనూలు

దేశంలో పదేళ్ల పాటు రాజ్యాని ఏలిన బీజేపీ ప్రభుత్వం ఈ దేశ ప్రజలకు చేసిందేమీ లేదని కులాల, మతాల మధ్య వైశాల్యాలు రేపుతూ రాజకీయ ప్రయోజనం పొందడమే ఏకైక మార్గంగా ఎంచుకున్న బీజేపీని ఓడించి ఇండియా కూటమిలో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో శాఖ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు పాల్గొని మాట్లాడుతూ దేశంలో భారత రాజ్యాంగాన్ని మారుస్తామని పదేపదే చెబుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడం కోసం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ బీఆర్ఎస్ ఇండియా కూటమిలో చేరకుండా ఒంటరిగా పోటీ చేయడం అంటే బీజేపీకి మద్దతు నిలబడమే తప్ప మరొకటి ఇది కాదన్నారు. మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే దేశాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు హోల్‌సేల్‌గా అమ్మేయడమే తప్ప మరొకటి కాదన్నారు.దేశంలో ప్రజాస్వామ్యం బ్రతికి బట్ట కట్టుకోవాలంటే ఇండియా కూటమిని గెలిపించక తప్పదని ఈ దేశ ప్రజలందరూ కూడా మతోన్మాద బీజేపీని ఓడించి ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, కే.గీత, మండల కార్యదర్శులు జి.అశోక్, కాశన్న, మండల నాయకులు రామయ్య, శాఖా కార్యదర్శులు సుభాష్, బాలరాజ్, సత్యం చారి, నాగరాజుగౌడ్, శ్యాంసుందర్, కాశన్న, తిరుపతయ్య, మధు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



'రైతు సంఘాలకిచ్చిన హామీలు అమలు చేయని బీజేపీని ఓడించండి'

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు

నవ తెలంగాణ-కందనూలు

రైతు చట్టాలు వాపత్ తీసుకునే సమయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అఖిలభారత రైతు సంఘాలకు రైతులకు రాసి ఇచ్చిన హామీలను అమలు చేయనందున పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ దాని మిత్ర పక్షాలను ఓడించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు జిల్లా రైతాంగాని కోరారు. మంగళవారం నాగర్‌కర్నూల్‌లో రైతు సంఘం జిల్లా సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం దేశంలోని రైతాంగానికి నష్టం చేసే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తే వాటిని రద్దు చేసేంతవరకు అఖిలభారత స్థాయిలో రైతు సంఘాలు పోరాటం చేస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడు వ్యవసాయ రైతు చట్టాలను రద్దు చేసింది. రైతు సంఘాలకు విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకుంటామని దేశ వ్యాప్తంగా రైతులు పండించే పంటలకు మద్దతు నిర్ణయించి పార్లమెంట్‌లో చట్టం చేస్తామని రైతు ఉద్యమం సందర్భంగా చనిపోయిన రైతుల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేస్తామని కేంద్ర మంత్రి కుమారునిపై చర్యలు తీసుకుంటామని పలు రకాల హామీలు రాతపూర్వకంగా రాసిచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా భారతదేశ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాబట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని తిరస్కరించాలన్నారు. దేశ వ్యాప్తంగా విద్యుత్ సవరణ చట్టం అమల్లోకి వస్తే తెలంగాణలో రైతుల వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందని ద్రాక్షగా మారుతుందని కాబట్టి రైతులను మోసం చేసిన బీజేపీ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఆయన రైతాంగానికి సూచించారు. దేశంలోని రాజ్యాంగ సంస్థలైన ఈడీ, సీబీఐ, కోర్టులు రాజ్యాంగ యంత్రంగాలని మొత్తం బీజేపీ గుత సంస్థలుగా మార్చేస్తున్నారని ప్రశ్నించే వారిని జైల్లో వేయడం అరెస్టులు చేయడం చేస్తున్నారన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని సవాలు చేసే స్థితిలో బీజేపీ ఉందని మతం పేరుతో కులం పేరుతో ప్రాంతాల పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టి మళ్ళీ అధికారంలోకి ఎలాగైనా రావాలని బీజేపీ ప్రయత్నాలను రాష్ట్ర జిల్లా రైతాంగం తిప్పి కొట్టాలని దేశంలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, బాలరాజు, నాయకులు శ్రీను, శ్యాంసుందర్, ఏ.కాశన్న క్రాంతికుమార్ పాల్గొన్నారు



ఇందిరమ్మ హయాంలోనే మహిళలకు పూర్తి హక్కులు

- ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ
- ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించండి

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఇందిరమ్మ హయాంలోనే మహిళలకు పూర్తి హక్కులు అందుతాయని అందుకే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఎంపీ అభ్యర్థి మల్లురవి సతీమణి రాజా భాన్సీ దేవి కోరారు. ఉప్పునుంతల మండల కేంద్రంలోని కొత్త యశోద ఫంక్షన్ హాల్ లో మండల మహిళా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ హయాంలోనే మహిళలకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు హక్కులు కల్పించడం జరిగిందని వారు గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆర్థికంగా



వెనుకబడిన కుటుంబాలలో ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం సగం జనాభా పూర్తి హక్కుల ద్వారా మహిళలకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి, ఆశ ,మధ్యాహ్నం భోజన కార్మికులకు నెలవారి గౌరవ వేతనాన్ని పెంచుతామన్నారు. సావిత్రిబాయి పూలే హాస్టల్ పథకం ద్వారా దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కనీసం ఒక వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఏర్పాటు చేస్తామని, దేశవ్యాప్తంగా ఈ హాస్టల్ సంఖ్యను రెట్టింపు చేస్తామని పార్టీ హామీ ఇచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని వారు తెలిపారు. మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి మల్లు రావిని భారీ మెజార్టీతో గెలిపించి సోనియమ్మ రుణం తీర్చుకుందాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మోపతయ్య, మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి,మాజీ సర్పంచ్ కట్ట సరితా రెడ్డి, మండల ముఖ్య నేతలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్.పవీణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ఎంతో అభివృద్ధి చేసిందని రైతులకు తెలంగాణ ప్రజలకు కేసిఆర్ అన్నలాగా ఉండి ఆదుకున్నాడన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ఏ ఒక్క గ్యారెంటీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని సాధ్యం కానటువంటి మోసపూరితమైన హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు ప్రజల గొంతుకగా పంపించాలని అందుకోసం బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పోతుల వెంకటేశులు, ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, పెంట్లవెల్లి మండల జడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ సుమన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పల్లె నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ బత్తిని రాజు, మండల కో-ఆప్షన్ నెంబర్ అబ్దుల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాగౌస్, రఫీ, సిలిండర్ సాదక్, వహాబ్, అబ్దుల్లారావుప్, అబ్దుల్లా నబీ, సమ్మద్, లాడ్జ్ సిరాజిద్దీన్, అడ్వకేట్ రాజు, బీసీ రామకృష్ణ, తైలం శీను, పూల గోపి, కొత్తపేట కురుమూర్తి, రవి గౌడ్, మంతటి రాజు, బోయ శేషు, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.



చదువుకున్న వ్యక్తిని పార్లమెంటుకు పంపిద్దాం

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ : నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి మన ప్రాంతానికి చెందిన చదువుకున్న వ్యక్తి అయినా ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను పార్లమెంటుకు పంపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెరుకూరు, బర్కత్ పల్లి, నారాయణపూర్, చౌదర్పల్లి గ్రామాలలో కార్యకర్తలతో కలిసి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ప్రజలంత ఆలోచన చేసి ఈసారి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మల్లు రవి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం కుడికిళ్ళ, యన్మన్ బెట్ల గ్రామాలలో మంగళవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ రఘుపతిరావు, నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 తేదీ వరకు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అమలు జరిగి తీరుతుందన్నారు. అదేవిధంగా 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటేసి మల్లు రవిని భారీ మెజారితో గెలిపించాలన్నారు. అలాగే మొల్ల చింతలపల్లి మల్లురవి గెలుపు కోసం గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల వద్ద కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొల్ల చింతపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మ రాజు యాదవ్, కొమ్మ వెంకటస్వామి యాదవ్, హైమావతి బాలస్వామి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గోదా శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

కల్వకుర్తి : తలకొండపల్లి మండలంలోని వెలిజాల గ్రామ సమీపంలో నిన్న ఎమ్మెల్యే వాహనం ఢీకొని మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి రూ.50లక్షల ఆర్థిక సహాయం అనుచరుల ద్వారా అందజేశారు. పబ్బతి నరేష్ కుటుంబానికి రూ.20లక్షలు, పరుష రాములు కుటుంబానికి రూ.30లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తెలిపారు.

అధ్యాపకుడు వెంకటయ్యకు ఆర్థిక సాయం

వెల్దండ : మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన ప్రైవేటు అధ్యాపకుడు వెంకటయ్య ఆరోగ్య పరిస్థితి బాగోలేక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ మంగళవారం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆరోగ్యం మెరుగుపరచుకోవడానికి తన వంతు సహకారం అందజేస్తానని శేఖర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హనుమంత్ నాయక్, నాయకులు రాజు నాయక్, హనుమంతు, శ్రీను, మల్లేష్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరించిన సీపీఐ(ఎం) నాయకులు



కోడేరు : మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మంగళవారం సీపీఐ(ఎం) నాయకులు 'బీజేపీ బంధిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పుస్తకంలో దేశం గురించి దేశ భవిష్యత్తు గురించి విపులంగా ఉన్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేసిన అకృత్యాల గురించి, అమలు చేయని హామీల గురించి కూలంకషంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ, మండల కమిటీ సభ్యులు ఎండి.మాలిక్, ఈశ్వర్, రమేష్, ఆయా గ్రామాల కార్యదర్శులు శివశంకర వరప్రసాద్, వి.రాజేష్, సీనియర్ నాయకులు వీ.లక్ష్మయ్య, డ్యాగ శివుడు, ఎస్.నరసింహ, జే.నరసింహ, ఆది భాస్కర్, రాజాపూర్ బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీకే బీఎల్‌పీ మద్దతు : ఎంఎం.గౌడ్

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో భవన కార్యాలయ సమావేశం హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీఎల్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంఎం.గౌడ్ మాట్లాడారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికలలో 400 స్థానాలు గెలుపొందితే, రాజ్యాంగ హక్కుల్ని కాలరాసి, రిజర్వేషన్లు ఎత్తివేయాలనే అంతర్గత ఎజెండాను తయారు చేసుకుందని, తద్వారా బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎలిమినేటి శ్రీశైలం జిల్లా అధ్యక్షులు, పంబలి బాలస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి, మద్దెల కృష్ణయ్య కమ్యూనిస్టు పార్టీ, నాయకులు కొయ్యల నాగయ్య, వెంకటయ్య, దర్గయ్య, భాస్కర్, నాగరాజు, అంజనేయులు, విజయ్, కొట్టం తిరుపతయ్య, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం..



ఊట్కూర్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మండలకేంద్రంలోని 37 బూత్‌లో మంగళవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్వాల్ సామి, మల్లెపల్లి అశోక్ , అజీమ్ , అంజాత్ , టైలర్ నరసింహ, రాజు అన్వర్ , డాక్టర్ రఘు , మహమ్మద్ రియాజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నగదు స్వాధీనం



క్రిష్ణ : ఎలాంటి ఆధారాలు లేని నగదును స్వాధీనం చేసుకున్నట్లు కృష్ణ మండల ఎస్ఐ షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు. మంగళవారం మండ లంలోని రాష్ట్ర సరిహద్దు చేగుంట చెక్‌పోస్ట్ వద్ద పార్లమెంట్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయిచూర్ పట్టణానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ కర్నాటక నుంచి రాష్ట్రంలోకి వస్తున్న సందర్భంగా ఆయన కారులో రూ.16,47,100 రూపాయలు ఉన్నందున వాటికి సరియైన పత్రాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకుని, అట్టి డబ్బులను ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కి పంపించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరైనా రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని, ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని , లేనిచో అట్టి డబ్బులను గ్రీవిఎస్ కమిటీకి పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సురేంద్రబాబు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, మిత్ర పక్షాలను ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి



ఊట్కూర్ : బీజేపీ, బీజేపీ మిత్ర పక్షాలను ఓడించండి.. ఇండియా వేదిక భాగస్వాములైన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో వివిధ వార్డులు, ఉపాధి కేంద్రం, బీడీ కార్మికులను కలిసి జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థి అయిన "చల్లా వంశీ చందర్ రెడ్డిని ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కార్పొరేట్ వర్గాలకు సేవ చేయడమే పనిగా పెట్టుకున్నదని ఆరోపించారు. నూటికి 99 శాతంగా ఉన్న వివిధ వర్గాల ప్రజలను ధరలు పెంచి ఎలాంటి ఉపాధి పెంచకుండా, నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరించి ప్రజల జీవితాన్ని దుర్భరం చేసిన పరిస్థితి కల్పించిందన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయిన నరేంద్రమోడీ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టకపోగా, మరింత నిరుద్యోగాన్ని పెంచే విధానాల్ని అవలంభిస్తున్నారన్నారు. దేశంలో 65శాతం పైగా ఉన్న రైతాంగం కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, రుణ విముక్తి చట్టాన్ని అమలు చేయాలని కోరినా పట్టించుకోని నరేంద్ర మోడీ, కార్పొరేట్లకు మాత్రం ఈ10 సంవత్సరాల కాలంలో రూ.15 లక్షల కోట్లకు పైగా అప్పులు మాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కరోనా కష్టకాలంలో ప్రజల పట్ల కనికరం చూపించకుండా వ్యవహరించారన్నారు. నరేంద్ర మోడీ మతం పేరుతో, దేవుడి పేరుతో ప్రజలను మభ్య పెట్టడం తప్పా, 99శాతం పైగా ఉన్న ప్రజలకు ఈ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. అందుకని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఇండియా కూటమి అధికారంలోకి తీసుకొచ్చేదానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోహన్‌రెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ. రైతు సంఘం మండల నాయకులు శంకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆదానీ,అంబానీల ఆస్తులు పెంచేందుకే మోడీ ప్రభుత్వం కృషి

- సీపీఐ జిల్లా కార్యదర్శి కే. విజయరాములు



నర్వ : దేశ అభివృద్ధిని గాలికి వదిలేసి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదానీ అంబానీల ఆస్తులను పెంచేందుకే పనిచేస్తున్నారని వనపర్తి జిల్లా సీపీఐ కార్యదర్శి కే. విజయరాములు ఆరోపించారు. మంగళవారం సీపీఐ నాయకులు, కార్యకర్తలతో కలిసి నర్వ మండలం బెక్కర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రిలయన్స్ ఆదానీ, అంబానీ ఆస్తులు పెంచేందుకు కృషి చేస్తుందని ఆరోపించారు. పదేళ్ల బీజేపీ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆస్తులు విక్రయిస్తున్నారని,మోడీ జన్‌ధన్ ఖాతాలు తెరిపించి ప్రజలను మోసం చేశారన్నారు. నల్లధనం వెలికి తీస్తానని చెప్పి ఓట్లు వేసుకొని రైతులు కూలీలు, నిరుద్యోగుల పాలిట శాపంగా మారారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో పాలమూరు- రంగారెడ్డి పతకం అటకె క్కిందని, పదేళ్ల చంద్రశేఖరరావు పాలనలో రాష్ట్రం అప్పుల పాలైనదని ఆరోపించారు. సీపీఐ పోరాటం ద్వారా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తెచ్చిందని అన్నారు. వంశీ చంద్‌రెడ్డిని గెలిపిస్తే పాలమూరును అభివృద్ధి చేస్తారన్నారు. అలాగే ప్రధానిగా రాహుల్ గాంధీని చేస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో దేశంలో దళితులు, మైనార్టీలకు రక్షణ కరువైందని, ఎస్సీ,ఎస్టీ, బీసీలను అణగదొక్కి రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం, మల్లేష్, కుతుబ్, ఎర్రన్న, సౌలు, నిస్సార్, నాయకులు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం



ఊట్కూర్ : ఊట్కూర్ గ్రామ పెద్దచెరువులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న కూలీలను మక్తల్ నియోజవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కలిసి మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి భారీ మెజార్టీగా గెలిపించాలని కోరారు. పని ప్రదేశంలో మాజీ శాసనసభ్యులు పార పట్టి కూలీలతో కలిసి కొత్త పని చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి , పట్టణ అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్ , అధ్యక్షులు అనంత కుమార్‌రెడ్డి , శివారెడ్డి , వడ్ల మునప్ప, అశోక్ , జాకీర్ , ఆసిఫ్, బాల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఊట్కూర్ : ఆశా డే లో భాగంగా మండలంలోని పులిమామిడి గ్రామంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యతపై ఉపాధి కూలీలు, ఆశా వర్కర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ కె చాంద్ సుల్తానా మాట్లాడుతూ జీవన్‌జ్యోతి అటల్ పింఛన్ యోజన, సైబర్ నేరలపై జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రభుత్వ వైద్యులు సాయిరాం సూపర్వైజర్ సురేష్ , ఆశా వర్కర్‌లు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

గత ఐదేళ్ల సర్పంచ్‌ల పాలనలో అప్పులే..!

- పెండింగ్ బిల్లుల కోసం నెలల తరబడి ఎదురుచూపు
- ఈ ప్రభుత్వంలోనైన బిల్లులు మంజూరయ్యేనా..?

నవ తెలంగాణ - ఊట్కూర్

గత ఐదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. పనులు చేపట్టి నెలలవుతున్న చేసిన పనులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో తాజా మాజీ సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఊట్కూర్ మండలంలో చోటుచేసుకుంది. మండ లంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2019 ఫిబ్రవరిలో ప్రజల చేత ఎనుకబడిన సర్పంచ్‌ల పాలనకు జనవరి 31,2024 నాటికి సర్పంచ్ గడువు ముగిసింది. గ్రామ పంచా యతీ లను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఎన్నికైన సర్పంచులకు నిరాశే మిగిలిందనే ఆరోపణ లు లేకపోలేదు. గత ప్రభుత్వ పథకాలతో సర్పంచ్లకు ఇబ్బందులు తప్పలేదని, చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో సర్పంచ పాలనలో అప్పులు తప్పా తృప్తి ఇవ్వలేదని విమర్శలు ఉన్నాయి. చేసిన పనులకు బిల్లులు రాక వడ్డీలు కట్టలేక ఇబ్బంది ఎదుర్కొంటున్నామని మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో సర్పంచులుగా ఎన్నుకున్నారు.. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాలను అభివృద్ధి చేయా లని సంకల్పంతో అప్పులు చేసి గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేశామని మాజీ సర్పంచ్ గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు సీసీరోడ్లు , మురికి కాలువలు , మన ఊరు మనబడి పథకంలో చేసిన పనులు, అలాగే ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద చేసిన పనులకు పూర్తి స్థాయిలో బిల్లులు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని వాపోయారు. ఒక్కో గ్రామపంచాయతీ లక్షలాది రూపా యలు రావాల్సి ఉందని తాజా మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు బిజ్వార్‌లో మన ఊరు.. మనబడి పథకంలో బాగంగా పాఠశాలకు పనులు చేసిన వాటికి నూతన గ్రామ పంచాయతీ భవనం, సీసీరోడ్ , మురుగు కాలువ నిర్మాణం, పాఠశాలకు వంట గదులు, ట్రైనింగ్ రూమ్, టాయిలెట్ రూమ్ తదితర పనులు చేసిన దాదాపు రూ.45 లక్షలు రావాల్సి ఉందని ఆ గ్రామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి సావిత్రమ్మ పేర్కొన్నారు. తిప్రస్‌పల్లిలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ నూతన భవనం నిర్మాణం పూర్తి చేయడం, మురికి కాలువలు నిర్మించడం, ట్రాక్టర్‌కు డీజిల్ డబ్బులు దాదాపు రూ.25,000 దాకా ఉన్నాయని, ఎన్ ఆర్ ఈ జీఎస్ పథకం కింద చేసిన దా దాపు మూడు లక్షలు, ఇలా దాదాపు రూ.25 లక్షలు రా వాల్సి ఉందని ఆ గ్రామ సర్పంచ్ సుమంగళ పేర్కొ న్నారు. నాగిరెడ్డిపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తి చేసి ప్రారంభం చేసిన ఇప్పటివరకు బిల్లులు రాలేదని సర్పంచ్ స్వాతి గోవింద్‌గౌడ్ పేర్కొన్నారు. సర్పంచ్ పదవీ కాలం పూర్తయినా.. ఇప్పటివరకు బిల్లులు రాలే దని పేర్కొన్నారు. ఐదేళ్ల సర్పంచ్ పదవికి అర్థం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో అభి వృద్ధి పనులు ప్రభుత్వ ఆదేశాల మేరకు.. పనులు చేసిన ప్పటికీ ఇప్పటివరకు బిల్లులు రాలేదని, దీంతో పెండింగ్ బిల్లులు సర్పంచ్లకు భారంగా మారాయని వాపోయారు.





పెండింగ్ బిల్లులు కోసం ఎదురుచూపు..

గ్రామాలలో గతంలో చేసిన అభివృద్ధి పనులకు నెలలు గడిచిన ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో ఇబ్బందికరంగా మారిందని తాజా మాజీ సర్పంచులు వాపోతున్నారు. అభివృద్ధి పనులు చేయాలని సంకల్పంతో అప్పులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని , బిల్లులు రాలేదు.. అప్పులు తీరలేదనే బాధ మిగిలి పోయిందని పేర్కొంటున్నారు. మరోపక్క తెచ్చిన అప్పులకు వడ్డీ పెరిగిపోతుందని వాపోతున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చింది..



ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ఐదేళ్లపాటు గ్రామపంచాయతీని అభివృద్ధి చేయాలని ప్రజలు సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ప్రజల ఆశీర్వాదాన్ని తప్పకుండా పాటించి అభివృద్ధి చేసేందుకు కృషి చేశాం, చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక ఇబ్బందికరంగా మారింది.

- సావిత్రమ్మ, బిజ్వార్ గ్రామం.

రూ. 25లక్షలు రావాల్సి ఉంది..



చేసిన అభివృద్ధి పనులకు దాదాపు రూ.25 లక్షలు బిల్లులు రావాల్సి ఉంది.నెలల తరబడి బిల్లుల కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత ప్రభుత్వం స్పం దించి పెండింగ్ బిల్లును మంజూరు చేయాలి.

- తాజామాజీ సర్పంచ్ సుమంగళ, తిప్రస్‌పల్లి గ్రామం.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే

ఊట్కూర్ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని అవుసలోని పల్లి , పెద్దజట్రం గ్రామాలలో హర్ గావ్ ఏక్ గంట కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీధర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు బాలకృష్ణారెడ్డి విగ్నేశ్వర్‌రెడ్డి ఎల్కోటి నారాయణరెడ్డి మణెమ్మ బసవరాజ్ గౌడ్ వెంకటేష్ గౌడ్ సత్యనారాయణ రెడ్డి నాగిరెడ్డి కు ర్షిత్ సాబ్ తో పాటుఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

నర్వ: త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.హర్ గావ్ ఏక్ గంట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి, బెక్కర్ పల్లి, ఎల్లం పల్లి, కుమార్ లింగంపల్లి, రాంపూర్ తదితర గ్రామాల్లో జరిగిన సమావేశాలల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని,ఎంపీ కూడా కాంగ్రెస్‌పార్టీ కి చెందిన అభ్యర్థి ఉంటేనే మరింత అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు. అవసరమైతే కేంద్రం తో కొట్లాడి రాష్ట్రానికి నిధులు తీసుకరావచ్చు అన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీగా చల్లా వంశీచందర్‌రెడ్డిని గెలిపించి సీఎం రేవంత్‌రెడ్డికి బహుమతిగా ఇద్దామని, అందుకు అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ప్రతీ పేద వాడికి ఇండ్లు,పెన్షన్, సంక్షేమ పథకాలు ఇస్తామన్నారు.అంతకు ముందు ఎమ్మెల్యే గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను,గ్రామ పెద్దలను గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వాటి పరిష్కార మార్గాలను తప్పకుండా చూస్తామన్నారు. అనంతరం కల్వాల,బెక్కర్ పల్లి,రాంపూర్ గ్రామాల్లో పలువు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు జలంధర్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, డీ. కృష్ణ రెడ్డి, కిరణ్, ప్రకాష్‌రెడ్డి రెడ్డి, జగదబిరాం రెడ్డి, మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షుడు శరణప్ప, నాగన్న , శ్రీనివాస్ రెడ్డి , వివేకవర్ధన్ రెడ్డి, ఆర్. శివంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : మండలంలోని తీలెరు, వెంకటాపూర్, పెద్ద చింతకుంట, రాకొండ, అప్పంపల్లి, పసుపుల,ఎలిగేండ్ల, ఇబ్రహీంపట్నం, పలు గ్రామాలలో మహబూబ్‌నగర్ పార్ల మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా హస్తం జోరు పెంచారు. తీలేరు గ్రామంలో మాజీ సర్పంచ్ రేవ తమ్మ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పింఛన్లు, ఇండ్లు, గ్రామ అభివృద్ధి చేసుకుందామన్నారు. కలిసికట్టుగా కాంగ్రెస్‌కు ఓటు వేసి వంశీ చంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. మండలకేంద్రంలో పార్ల మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గుర్తు చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ సునీత, బజరప్ప, వెంకట్ రెడ్డి, శివ రాములు, పటేల్ శీను,కురువ సంఘం అధ్యక్షులు మొనప్ప, కురుమన్న కొండన్న, మల్లయ్య, తీలేరు, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మరికల్‌లో..



నర్వలో..

మోడీ పర్యటన బందోబస్తు .. ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రానికి ఈ నెల 10వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్, ఎస్ పీజీ అధికారులు డీఐజీ జియా కుమార్, ఏఎస్పీ ప్రవీణ్ నౌటీయల్‌లు జిల్లా కేంద్రంలోని ఎర్ర గుట్ట దగ్గర హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మినీ స్టేడియం గ్రౌండ్లో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. మీటింగ్ స్థలంలో బారికెడ్స్ ఏర్పాటు, వీవీఐపీ, వీఐపీ గ్యాలరీ లను, మీడియా పాయింట్ వద్ద బారికేడ్స్ ఏర్పాటు, పబ్లిక్ ఎంట్రన్స్, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. ఎలాంటి ట్రాఫిక్ ఇబంధులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. పార్కింగ్ స్థలాలను పరిశీలించాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీతో పాటు ఎస్పీజీ పోలీసులు, డీఎస్పీ ఎన్. లింగయ్య, డీసీఆర్బీ డీఎస్పీ మహేష్, ఆర్డీవో మధు మోహన్, బీజేపీ నేతలు నాగురావు నమాజీ, కే.రతంగ్ పాండు రెడ్డి, శ్రీనివాసులు, సీఐ శివ శంకర్, ఎస్బీ సీఐ రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి



నారాయణపేటటౌన్: సూక్ష్మ పరిశీలకుల, రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జీ.రవి నాయక్ నేతృత్వంలో నిర్వహి ంచారు. మహబూబ్‌నగర్ జరుగనున్న లోక్ సభ ఎన్నికలలో, నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి, రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి సూక్ష్మ పరిశీలకుల బృందాలను కేటాయి ంచారు. మంగళవారం మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని ఎన్ఐసీ సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జీ.రవి నాయక్ నేతృత్వంలో ఎన్.ఐ.సీ.సాఫ్ట్‌వేర్ ద్వారా సూక్ష్మ పరిశీలకుల రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. ఈ సమావేశంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షడీ. ఐ .ఓ సత్యనారాయణ మూర్తి, మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారి ప్రవీణ్, ఎల్.డీ.ఎం. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడ్డ చిరుత..



నారాయణపేటటౌన్ : కొత్తపల్లి మండలంలోని నందిగామ గ్రామ శివారులో గత కొన్ని రోజుల నుంచి చిరుత సంచరిస్తుందన్న గ్రామస్తుల సమాచారం మేరకు.. నారాయ ణపేట రేంజ్ అటవీశాఖ అధికారులు చిరుతను బంధించుటకు బోనులో ఎరగ మేకను ఉంచారు. మేకను తినడానికి చిరుత పులి వచ్చి బోనులో చిక్కింది. చిక్కిన చిరుతపులిని అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. అమ్రాబాద్ దండకారణ్యంలో చిరుతని సురక్షితంగా వదిలి నట్లు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వై. శ్రీనివాస్, అటవీ క్షేత్రాధికారి పీ.వంశీకృష్ణ, శిక్షణ అధికారి లక్ష్మణ్, అటవీ శాఖ సిబ్బంది,రెస్క్యూ టీం పాల్గొన్నారు.

కొనసాగుతున్న పీఓ, ఏపీఓల శిక్షణ

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పీఓలు, సహాయ పీఓ, ఓపీఓ లకు ఎన్నికల నిర్వహణ, ఈవీఎంలపై 3వ రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం కొనసాగింది. ఒక్కో తరగతి గదిలో కొంత మంది పీఓ, సహాయ ఏపీఓ, ఓపీఓ లు శిక్షణలో పాల్గొని ఈవీఎంల నిర్వహణతో పాటు, వివిధ రకాల ఫారాలు నింపడంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అన్నింటిపై ఒకటికీ రెండుసార్లు సరిచూసుకున్నారు. అక్కడే ఉన్న మాస్టర్ ట్రైనర్ ద్వారా అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. ఈవీఎం యంత్రంలో ఏమైన సాంకేతిక సమస్య వస్తే ఎలా సరి చేయాలి, వీవీ ప్యాట్ లో బ్యాటరీ అమరిక, మాక్ పోలింగ్ ఎలా నిర్వహించాలనే అంశాల పై పున:పరిశీలన చేశారు. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులు మంగళవారం గురుకుల పాఠశాలలోని పెసిలిటే షన్ కేంద్రంలోని పోలింగ్ బూత్‌లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
బుధవారం | మే 08, 2024 | www.navatelangana.com

దరఖాస్తు చేసుకోండి



జోగులాంబ గద్వాల : బాలశక్తి పురస్కార్ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కే.సుధారాణి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2024 - 25 సంవత్సరానికి గాను రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డ్ కోసం అర్హులైన చిన్నారులకు అందించనున్న బాలశక్తి పురస్కార్ అవార్డులకు జులై31 వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 06 నుంచి 18 ఏళ్ల వయస్సు గల బాల బాలికలు వివిధ రంగాలలో అనగా ఆవిష్కరణ , సృజనాత్మకత, మంచి అభ్యాస వాతావరణం, సాంస్కృతిక కళలు, సాహసం, క్రీడలు, సామజిక సేవ, శాస్త్ర, సాంకేతిక తదితర రంగాల్లో ప్రతిభ కనబర్చిన బాలలు awards.gov.in వెబ్ సైట్ ద్వారా జులై, 31 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన చిన్నారులకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు.

సప్లమెంటరీ ఫీజు గడువును పెంచాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇంటర్మీడియట్ విద్యార్థుల సప్లమెంటరీ ఫీజు గడువును పెంచాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కో కన్వీనర్ శివకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫీజును చెల్లించడానికి అతి తక్కువ సమయం ఇవ్వడం వల్ల, విద్యార్థులకు సమగ్రమైన సమాచారం లేకకపోవడంతో ఫీజులు చాలామంది కట్టలేకపోయారని, ఇప్పటికీ విద్యార్థులు కళాశాలల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఉపాధి లేక కరువుతో విద్యార్థులు వివిధ రకాల పనులలో నిమగ్నమయ్యారని , దీంతో ఫీజు చెల్లింపు విషయమై సరైన సమాచారం లేక ఫీజులు కట్టలేదని అన్నారు. పరీక్షా ఫీజు కట్టే సమయం కూడా చాలా తక్కువగా ఇవ్వడంతో చాలామంది విద్యార్థులు వినియోగించుకోలేదని పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు ఉపాధి అవసరాల రీత్యా వేరే ప్రాంతాలకు వలస వెళ్లడం ఒక కారణమన్నారు. పరీక్షలకు ఇంకా సమయం ఉన్నందున, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని జరిమానా లేకుండా ప్రభుత్వం అదనంగా ఫీజు గడువును పెంచి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు : కలెక్టర్



జోగులాంబ గద్వాల : పార్లమెంట్ ఎన్నికల విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. మంగళవారం స్థానిక ఎం ఏ ఎల్ డీ కళాశాలలో పీ.ఓ , ఏ.పీ. ఓ , ఓ.పీ.ఓల శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు తావులేకుండా సమర్థ వంతంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. పోలింగ్ జరిగే ముందురోజు ఎన్నికల సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి సకాలంలో సేకరించుకొని పోలింగ్ సామాగ్రిని తీసుకుని వెళ్లాలన్నారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసు కొని, పోలింగ్ రోజు ఉదయం 5:30 కు అన్ని రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్‌పోలింగ్ ప్రారంభించాలన్నారు. ఉదయం 7:00 గంటలకు పోలింగ్ ప్రారంభించాలన్నారు. సమయ పాలనతో అన్ని పనులను సకాలంలో పూర్తి చేసుకుంటూ ప్రతి రెండు గంటలకు అందజేయాల్సిన నివేదికల వివరాలను అందజే యాలన్నారు. ఈవీఎంల పనితీరులో ఏవైనా సమస్యలు తలెత్తితే సెక్టోరియాల్ అధికారులను సంప్రదించి పరిష్కరించు కోవాలన్నారు. పోలింగ్ రోజు సాయంత్రం 6:00 గంటల వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ప్రతి ఓటర్‌కు టోకెన్‌లు అందజేసి గేట్ మూసివేయాలన్నారు. టోకెన్లు జారీ చేసిన వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. మాస్టర్ ట్రేనర్లు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి ఎన్నికల ప్రక్రియ విజయ వంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయినా తరువాత ఎన్నికల సామాగ్రిని నాగర్ కర్నూల్ తరలించి భద్రపర్చాలన్నారు. ఎన్నికల విధులలో ఎలాంటి పొరపాట్లకు అస్కారం లేకుండా పనులను పూర్తిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ పీ.ఓ , ఏ.పీ. ఓ , ఓ.పీ.ఓలు ఈ. వీ.ఎం లపై, ఎన్నికలకు సంబంధించిన 17 సీ. ఫారం, పీ ఓ డైరీ తదితర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నర్సింగ్ రావు, పీ. ఓ లు, ఏ.పీ.ఓ లు, ఓ.పీ.ఓ లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీని ఓడిద్దాం : సీపీఐ(ఎం)

ధరూర్ : తెలంగాణకు అన్యాయం చేసిన బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ బందీఖానా నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం బుక్ లెట్ విడుదల చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి నిధులు పథకాలు ప్రాజెక్టుల మంజూరు సహా అన్ని అంశాల్లోనూ తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్షను ప్రదర్శించి అన్యాయం చేసిందని అన్నారు. బీజేపీని ఓడించి డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఐటీఆర్, బయ్యారం ఉక్కు కర్మాగారం లాంటి ప్రాజెక్టులు ఏర్పాటు రాష్ట్రంలో ఏర్పాటుకు ఎన్ని పోరాటాలు చేసిన స్పందించ లేదన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన గిరిజన యూనివ ర్సిటీని పట్టించుకోకపోవడంతో విద్యార్థుల పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీని సైతం మహారాష్ట్రకు తరలించి ఉపాధి లేకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఒక్క జాతీయ పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. ఫార్మాసిటీ, డిఫెన్స్, కారిడార్, నిమ్స్ ఏర్పాటు జాతీయ స్థాయి చేనేత పరిశోధన కేంద్రం లాంటి ప్రాజెక్టులకు ఎన్ని సార్లు నిధులు అడిగినా కేంద్రప్రభుత్వం మొండి వైఖరి చూయించిందని అన్నారు. అన్ని రకాలుగా తెలంగాణ పట్ల వివక్షతను ప్రదర్శిస్తూ అన్యాయం చేసిన బీజేపీకి రాష్ట్రంలో ఓట్లు అడిగిన కనీస నైతిక అర్హత లేదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మూడున్నర లక్షల కోట్లు కేటాయి ంచాల్సి ఉండగా కేవలం రూ.37 వేల కోట్లు కేటాయించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం.. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు మరొక న్యాయం చేస్తూ తెలంగా ణను తీవ్ర అన్యాయానికి గురి చేసిన బీజేపీని ఓడించాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, మండల నాయకులు మేకలనరసింహ,గోవిందు,దేవదాస్ , ప్రవీణ్ , రాజు , తిమ్మప్ప పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

- అదనపు కలెక్టర్ మునిని వెంకటేశ్వర్లు



జోగులాంబ గద్వాల : పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినుయోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాల యంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్ల రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి వివరాలపై అధికారులను అడిగి తెలుసు కున్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించారు. ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓటరు హెల్ప్‌లైన్ కౌంటర్ వద్దనే ఓటర్ జాబితాలోని క్రమసంఖ్య, పార్ట్ నంబర్‌ను చెక్‌చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఎంపీ అభ్యర్థిని గెలిపిద్దాం

- బీఎస్పీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎస్. రాజు



గట్టు : బహుజన్ సమాజ్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి బీసమొల్లా యేసేపుకు మద్దతుగా ఆ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ బంధారీ ఎస్ రాజు మంగళవారం గట్టు మండలంలోని చాగదోణ గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు 60 శాతానికి పైగా ఉన్న దేశంలోని బీసీలను కేవలం ఓటుబ్యాంకు గానే పరిగణిస్తున్నాయని అన్నారు. సోమవారం మానవపాడు మండలకేంద్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. బీసీల రిజర్వేషన్లను కాంగ్రెస్, బీజేపీలు ఎప్పుడు అడ్డుకుంటూనే ఉంటాయని అన్నారు. మండల సిఫార సులను అమలు చేయాలని బీసీలు పెద్దఎత్తున ఉద్యమం చేస్తే.. భారతీయ జనతా పార్టీ యాత్ర చేసి ఉద్యమాన్ని అడ్డుకుందని పేర్కొన్నారు. కాంగ్రెస్-బీజేపీలు వేర్వేరు పార్టీలైన.. వాటి పని విధానం ఒకటేనని అన్నారు. కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే మండల కమిషన్ సిఫారసులను అమలు చేసి చట్ట సభల్లో రిజర్వేషన్‌లను అమలు చేస్తుందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు పరిధిలోని గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు బీఎస్పీకి మద్దతు ఇచ్చి అభ్యర్థి బీసమొల్లా యేసేపును అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుద్దాం

- జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల ఇన్‌చార్జీ సరిత



ధరూర్ : బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మోద్దు అని, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుద్దాం అని జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల ఇన్‌చార్జీ సరిత పిలుపునిచ్చారు. గద్వాల నియోజకవర్గం నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికలప్రచారంలో భాగంగా మంగళవారం కేటీదొడ్డి మండలంలో నందిన్నె, కేటీదొడ్డి, కోండపురం, మైలగడ్డ గ్రామాలలో జెడ్పీచైర్మన్ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య ప్రచారం నిర్వహించారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ మాట్లాడుతూ మే 13న జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీ రూ.400 లకు పెంచుతామన్నారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు (ఉచిత బస్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా) 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ హామీలను నెరవేర్చిందని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఈ పథకాలు అమలుకు నోచుకోలేదని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇచ్చిన హామీలను తూ చా తప్పకుండా అమలు చేస్తామని, ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఆగస్ట్ 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్, పద్మారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సురేష్, ఎంపీటీసీ మహేష్, గుంతా బాయి శ్రీను, మిల్లు వీరన్న, రాఘవేంద్ర, సీ.నరేష్, వెంకటేష్, విష్ణు చిత్తుడు, శేషాద్రి, వెంకటేశ్వర రెడ్డి, ఉప్పేరు సుభాష్, రంగారెడ్డి, మల్లికార్జున్, రామన్ గౌడ్, డబ్బ నర్సింహులు, దాబా శ్రీను, స్వామి, చింత లన్న, వీరేష్, కృష్ణ, సామి తదితరులు పాల్గొన్నారు.



వైద్యారోగ్య సిబ్బందికి అవగాహన

గట్టు : వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ ఆదేశాల మేరకు .. గట్టు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము గట్టు ,దరూర్ ప్రభుత్వ ఆరోగ్య వైద్య సిబ్బంది వారందరికీ డీఎంహెచ్వో ఆఫీస్ ఎన్సిడి పై అవగాహన , ఆబా లింకింగ్ కొరకు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్సీడీకి సంబంధించిన స్క్రీనింగ్ విషయాలు తెలిపి త్వరగా బీపీ షుగర్ వారికి ఆబా లింకింగ్ చేయాలని, ఫాలాప్ చేయాలని, సరైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ నెలలో 30 సంవత్సరములపైబడిన వారం దరికీ స్క్రీనింగ్ క్వాలిటీ చేయాలని వారంలో మూడు రోజులు రోజు 30 మంది క్యాన్సర్ స్క్రీనింగ్ చాలా జాగ్రత్తగా నిర్వహించి వ్యాధిగ్రస్తులను నిర్ధారించి ఆన్‌లైన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్సీడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, మక్సూద్, ఎంపీహెచ్ లకు , ఎమ్ ఎల్ హెచ్ పీ డాక్టర్స్ స్టాఫ్ సీహెచ్ఓ ఆనందయ్య, సూపర్ వైజర్స్ స్టాఫ్ స్వర్ణలత, హీర్యా నాయక్, నర్సింహులు, ఎంఎల్ హెచ్ పీ డాక్టర్స్ , వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



గట్టు : మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గట్టు మండల అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యాంశాలు నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మల్లు రవి ని భారీ మెజార్టీ గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో.. ప్రజలే పాలకులు

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూచకుళ్ల సుహాసన్ రెడ్డి
- రైతుబంధు జమచేసిన సీఎం చిత్రపటానికి పాలాభిషేకం
- హామీలు అమలు చేసి ప్రజల గుండెల్లో సీఎం రేవంత్ రెడ్డి సుస్థిర స్థానం
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి గెలుపు ఖాయం



బిజినేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో ప్రజలే పాలకులని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూచకుళ్ల సుహాసన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ మండల నాయకులు, రైతులతో కలిసి పాలాభిషేకం చేసి ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ తో మిగిలిపోయిన రైతుల ఖాతాల్లో సోమవారం రాత్రి రైతు భరోసా (రైతుబంధు) నగదును సీఎం రేవంత్ రెడ్డి జమ చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి వెళ్ళిన బీఆర్ఎస్ ప్రభుత్వం తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రైతులకు పెట్టుబడి సాయం రైతుబంధు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని తప్పుడు ఆరోపణలు చేసిన వారికి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీలు రాష్ట్రంలో, కేంద్రంలో పదేళ్ళు అధికారంలో ఉండి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిందేమీ లేదని, కేవలం ప్రజా ధనాన్ని ఇష్టానుసారం దోచుకొని కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. గ్రామాలకు వచ్చే ప్రతిపక్ష పార్టీల నాయకుల మాయ మాటలు నమ్మితే గోసపడుతామని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవం త్ రెడ్డి అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి 3 లక్షల ఓట్ల మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. ఆయన వెంబడి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, ఎంపీటీసీ శ్రీశైలం, కర్నాటి తిరుపతయ్య, గంగనమోని తిరుపతయ్య, గోవింద్ నాయక్, భగవంత్ గౌడ్, కత్తె ఈశ్వర్, ముక్తార్, మొల్గర రాములు, వెంకటేష్ గౌడ్, అజీజ్, శ్రీనివాస్ గౌడ్, పిట్టల బుచ్చన్న, వంగ వినిత్ గౌడ్, పులేందర్ తదితరులు ఉన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

పెద్దకొత్తపల్లి : కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిందని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలం చెందిందనీ కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మరికల్ ముష్టిపల్లి చంద్రకల్ గ్రామాలలో బీ ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసరి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి , ఎన్నికల ఇన్‌చార్జ్ మాజీ స్పోర్ట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రకల్ గ్రామంలో ఉపాధి కూలీలతో ఆయన ముచ్చటించి బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్ రావు, కొత్తపేట సింగల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పీ. నాగరాజు, పెద్దకొత్తపల్లి ఎంపీటీసీ రేణుకనాగరాజు, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం : ఎంపీపీ



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

పేద ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మాట నిలుపుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మరికల్, వెన్నచర్ల గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు. ఆగస్టు 15 లోగా రైతు రుణమాఫీ రెండు లక్షలు చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలలో ఐదు వాటిని అమలు చేసిందని ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల లబ్ధిదారులకు ఆలస్యం అవుతుందని ఎన్నికల అయిపోయిన వెంబడే ఐదు పథకాలను లబ్ధిదారులకు చేకూరుతాయని, అలాగే మరో నూతన ఐదు గ్యారంటీలను ప్రకటించిందని వాటిని కూడా త్వరలోనే ప్రజలకు అందజేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. అనంతరం,ఉపాధి హామీ కూలీలా దగ్గరికి వెళ్లి రోజు వారి, మస్టరులపై అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీల వేతనం కూడా పెంచుతామని, ఆలస్యం లేకుండా డబ్బు చెల్లించే విధంగా చూస్తామని, ఉపాధి కూలీలకు హామీ ఇచ్చారు. ఉపాధి కూలీలకు వాటర్ బాటిలను అందజేశారు. ఈ నెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవి కుమార్ , మాజీ ఉప సర్పంచ్ జీ. పర్వతాలు, మాజీ ఎంపీటీసీ కర్ణ యాదవ్ ,మాజీ వార్డ్ మెంబెర్ భాస్కర్ ,వార్డ్ మెంబెర్ తిరుపతయ్య, యువ నాయకులు వీ. బాలింగచారి , జంగంపెద్దరాజు, ఎండీ. నిరంజన్, సలీమ్, రాం ప్రసాద్, లక్ష్మి కాంతం ,సింగోటి,కె.రవికుమార్, కుంటి పిల్ల రాముడు, సుదర్శన్, రామకృష్ణ, విరస్వామి, మద్దని సాయి, చెన్నయ్య, డీ. బాలస్వామి, ముచ్చపోతశంకర్, ఖాజా, కరీం, కురువ నరసింహ, అర్జున్, దర్శన, కార్తీక్, బైని పెద్ద బాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.